24-2Pg1exHMNWJQEBPRCVGT.qxd:24-2Pg1exHMNWJQEBPRCVGT.qxd 24/02/24 12:32 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM


**మాజీ ప్రిన్సిపల్ సెక్రటరీ జన్నత్ హుస్సేన్ కన్నుమూత** 2లో

**బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే లాస్యనందిత కారు ప్రమాదంలో మృతి**


అనంతపురం : fb.com/vaartha

Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

24-2-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 24 పేజీలు: 08+4 వెల: 6.50


# మార్చి రెండో వారంలో ఎన్నికల నోటిఫికేషన్

## ఇసి అధికారుల బృందం రాష్ట్రాల పర్యటనలు ముగింపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:** లోక్‌సభ ఎన్నికల తేదీలు ప్రకటనకు ముందే రాజకీయ పార్టీలు సీట్లసర్దు బాటులో కొన్ని మునిగితే అధికారంలోని ఎన్డీయే కూటమి ప్రచారాన్ని హోరెత్తిస్తోంది. మరోపక్క కాంగ్రెస్ పార్టీ జోడోన్యాయ్‌యాత్రను కొనసాగిస్తోంది. పార్టీల్లో సీట్లకోసం అభ్యర్థుల ఉత్కంఠ, సిట్టింగ్‌ల భవిష్యత్తు వంటివి జోరుగా ప్రచారం సాగుతుంటే ఎన్నికల కమిషన్ కూడా రాష్ట్రాల్లో పర్యటించి ఎన్నికల సన్నద్ధతకు ఏర్పాట్లు సమీక్షిస్తోంది అన్ని రాష్ట్రాల్లోను కేంద్ర ఎన్నికల కమిషన్ బృందాలు పర్యటించి నివేదికలు పొందుపరిచాయి. కాగా మార్చి 13 తర్వాత ఎప్పుడైనా సరే కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల తేదీలనుప్రకటించే అవకాశం ఉందని శుక్రవారం రాష్ట్రాలకు చెందినఅ ధికారులు చెపుతున్నారు. రాజకీయ పార్టీలు, స్థానిక అధికారులతో సమావేశాలునిర్వహించిన ఈసీ బృందం ప్రస్తుతం తమిళనాడులోపర్యటిస్తోంది. ఈరాష్ట్రాలపర్యటన మార్చి 13వ తేదీకి ముందే ముగుస్తున్నది. ఆ తర్వాత ఎన్నికల షెడ్యూలునువిడుదలచేస్తుందని అంచనా. ఇక ఎన్నికలను స్వేచ్ఛగా నిష్పాక్షికంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం కృత్రిమమేథ సాంకేతికపరిజ్ఞానం వినియోగిస్తోంది. సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లనుంచి తప్పుడు సమాచారాన్ని అభ్యంతర కర సమాచారాన్ని తొల గించడానికి ఈ టెక్నాలజీని ఉపయోగించనున్నట్లు తెలుస్తోంది. సమాచారం తొలగించేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటుచేస్తున్నట్లు సమాచారం. ఎన్నికలు జరిగే సమయంలో సోషల్‌మీడియాలో తప్పుడు



సమాచారం ఉంటే ఆకంటెంట్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో వెంటనే తొలగిస్తారు. ఒకవేళ ఏదైనా రాజకీయ పార్టీ లేదా నాయకుడు తరచూ నిబంధనలు ఉల్లంఘిస్తే ఈసీ తీవ్రస్థాయి చర్యలు తీసుకుంటుంది. ఆ సోషల్‌మీడియా ఖాతాను బ్లాక్‌చేయాలని సామాజిక మాధ్యనిర్వాహకులను ఆదే శిస్తుంది. ప్రస్తుతంఎన్నికల సంఘం అధికారులు జమ్ముకాశ్మీర్; ఉత్తరప్రదేశ్‌లలో కూడా పర్యటించిన తర్వాత మొత్తం రాష్ట్రాలపర్యటన పూర్తి అవుతుంది. కొన్ని నెలలుగా రాష్ట్రాల ఎన్నికల సిఇఒలతో కేంద్ర ఎన్నికల అధికారులు సమీక్షలుచేస్తున్న సంగతి తెలిసిందే. ఈవీఎంల తరలింపు, భద్రతా దళాల మొహరింపు,సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టంచేయాలని కేంద్ర అధికారులు స్పష్టం చేసారు.



శుక్రవారం ఉద్యోగ సంఘాలతో చర్చల్లో పాల్గొన్న మంత్రి బొత్స,సజ్జల,జవహర్‌రెడ్డి

# ఉద్యోగులకు మార్చి నాటికి ఐఆర్ కాదు..పిఆర్సీఇస్తాం

## బకాయిలన్నీ చెల్లిస్తాం: ప్రభుత్వం

### సమస్యలపై ఆందోళనలు కొనసాగుతాయన్న ఉద్యోగుల నేతలు

**విజయవాడ ఫిబ్రవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగుల సమస్యల పరిష్కారం ప్రభుత్వం బాధ్యతగా చేపడుతుందని విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేసారు. ఉద్యోగులకు ప్రభుత్వం మధ్యంతర భృతి ఇవ్వడం తమ ప్రభుత్వ విధానం కాదన్నారు. పీఆర్సీ నే మార్చినాటికి ఇస్తా మన్నారు.గతంలో కరోనా కారణంగానే పీఆర్సీ ప్రకటించలేక పోయామన్నారు. అందుకే ఐఆర్ >>2

# సిఎం జగన్ ప్రాణాలకు ముప్పు: ఇంటెలిజెన్స్ నివేదిక 2లో

# పేదలకు పక్కా ఇళ్లలో ఎపి అగ్రస్థానం

### చంద్రబాబుకు మద్దతిచ్చేది నాన్‌రెసిడెంట్లు మాత్రమే

### కుప్పంలో బైబై బాబు అంటున్నారు

### పేదలకు పట్టాలివ్వకుండా చంద్రబాబు 1191 కేసులు వేశారు

### ఒంగోలు సభలో సిఎం జగన్





శుక్రవారం ఒంగోలులో జరిగిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎం జగన్, సభకు హాజరైన అశేష జనవాహిని

**ఒంగోలు, ప్రభాతవార్త :** ఎన్నికలు జరుగుతున్న ఈ సంగ్రామంలో మనం సిద్ధం అంటుంటే మరోవంక చంద్రబాబు భార్య మా ఆయన సిద్ధంగా లేరు అంటుంది. ఏకంగా కుప్పంలోకి వెళ్లి ఆమె బైబై బాబు అంటూ పంచ్ డైలాగ్‌లు వస్తున్నాయని, ఇలాంటి చంద్రబాబును ఎవరు సమర్ధిస్తారని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నవరత్నాలు- పేదలందరికి ఇళ్లు కార్యక్ర మంలో భాగంగా ప్రకాశంజిల్లా ఒంగోలు నగరంలోని ఎన్. అగ్రహారంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా జరిగిన ఇళ్లస్థలాల భూ హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాట్లా డుతూ బాబును ఏనాడు లేనివారు, రాష్ట్రానికి రాని వారు, వారి సొంత ఊరు తెలియని వారు, వారికి ఇక్కడ ఓటే లేనివారు మాత్రమే నాన్ రెసిడెన్స్ మాత్రమే చంద్రబాబును సమర్ధిస్తున్నారని అన్నారు. నాకు నాన్ రెసిడెన్స్ మద్దతు లేదు. పచ్చ మీడియా మద్దతు లేదు. దత్తపుత్రుడి మద్దతు నాకు లేదు. మీకు, మీ ఇంట్లో మంచి జరిగి ఉంటే మాత్రం మీ బిడ్డకు మీరే తోడుగా నిలవాలని ఆయన కోరారు. తాను పైనున్న దేవుడిని నమ్మాను, ప్రజలను నమ్మాను అని అన్నారు. మనం ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి అడుగులు ముందుకు వేస్తే వీలు లేదన్న అక్కసుతో చంద్రబాబు వేయించిన కేసులు ఎన్నో తెలుసా అని ప్రశ్నించారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 1191 కేసులు ఈ తెలుగుదేశం దుర్మార్గులు వేశారని అన్నారు. కేవలం మీ బిడ్డ నా అక్కచెల్లెమ్మలకు ఇంటి స్థలాలు, పట్టాలు ఇవ్వకూడదనే దుర్బిద్ధితో కేసులు వేశారని ఆయన పేర్కొ న్నారు. ఇవ్వన్ని చూసినప్పుడు అర్ధమైంది ఏమిటో తెలుసా.. పేద లకు కన్నీరు ఉండాలని బాబు పన్నిన కుట్ర అని బాబు సృష్టించిన న్యాయపరమైన అడ్డంకులు ఒక్కొక్కటిగా దాటుకుంటూ నేడు ఒం గోలులో 21వేల మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తున్నామని సీఎం జగన్ పేర్కొన్నారు. ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 20వేల 840 ఇళ్ల స్థలాల రిజిస్టర్డ్ కన్వేన్షన్ డిడ్స్ పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. చరిత్రలో తొలిసారి పేదలకు ఇంటి స్థలాలు, రిజిస్టర్డ్ కన్వేన్స్ డిడ్స్ అందజేయడం ఇదే మొదటి సారి అన్నారు. 14ఏళ్ల చంద్రబాబు పరిపాలన చేశారు. మూడు సార్లు ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చున్నారు.మీ పేరు చెప్తే రైతుల >>2




వార్త

ధైర్యం ఒక ఆయుధం, దాన్ని పట్టుకుంటే అసాధ్యాలన్నీ సుసాధ్యాలవుతాయి.

-రోజర్


# విస్తరిస్తున్న విద్యావ్యాపారం

ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి ఆరాధించి పూజించిన విద్య రానురాను అంగడి సరుకుగా మారిపోతున్నది. నేడు విద్య ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. విద్యనే కాదు విద్యార్థులతోసహా ఏకంగా విద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. బాలబాలికలకు పుస్తకాల బరువు, తల్లిదండ్రులకు ధనభారం మోయలేనంతగా పెరిగిపోతున్నాయి. పాలకుల అసమర్థతకు నిదర్శనంగా విద్యావ్యాపారం దేశవ్యాప్తంగా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది. తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. లాభసాటిగా ఉన్న ఈ వ్యాపారంలో గతంలో ఇతర వ్యాపారాలు చేసినవారు, కాంట్రాక్టులు, మరికొందరు రాజకీయ నాయకులు ప్రత్యేక్షంగా, పరోక్షంగా పాలుపంచుకుంటున్నారు. వాస్తవంగా చూస్తే ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్‌బడులు లేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో అక్కడక్కడ ప్రైవేట్ బడులు నడిచేవి. వాటిలో వ్యాపార ధోరణులు కన్పించేవి కాదు. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి ఆ బడులు నడిపేవారు. అందువల్ల ఆనాడు ప్రైవేట్ పాఠశాలలను అరికట్టాల్సిన అవసరం లేకుండాపోయింది. ప్రభుత్వ విద్యకూడా అంతోఇంతో పటిష్టంగానే నడిచింది. కానీ పరిస్థితులు మారిపోయాయి. పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు, అవినీతి, వీటన్నింటిని మించి నేతలు ఎన్ని నీతులు వల్లిస్తున్నా రాజకీయ జోక్యంతో ప్రభుత్వ విద్య నానాటికీ దిగజారిపోతున్నది. రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందోననే ఆందోళన కూడా వ్యక్తమవుతున్నది. బీదాబిక్కి జనం కూడా ప్రైవేట్ విద్యకోసం ఆరాటపడుతున్నారు. మరొకపక్క దేశంలో అందరికి నాణ్యమైన విద్యను అందించే ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదు. దేశవ్యాప్తంగా ఇటీవల ఇరవైఆరు రాష్ట్రాల్లో ఇరవైఎనిమిది జిల్లాల్లో పాఠశాల విద్యపై జాతీయ విద్యపరిశోధన, శిక్షణా మండలి (ఎన్‌సిఆర్టీ), ప్రథమ్ సంస్థలు సర్వే నిర్వహించాయి. ఆ సంస్థలు తాజాగా వెల్లడించిన నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం, తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో ఈ సర్వేలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో చదివే పధ్నాలుగు యేళ్ల నుంచి పద్దెనిమిది యేళ్ల వయస్సు ఉన్న ముప్పైఐదువేల మంది విద్యార్థినీవిద్యార్థులతో సర్వే నిర్వహించారు. దాదాపు ఇరవైఐదు శాతం ప్రాంతీయ భాషల్లో రెండో తరగతి పాఠ్యపుస్తకాల్లోని పదాలు, వ్యాఖ్యాలను చదవలేకపోయారు. ఐదేళ్ల క్రితం నిర్వహించిన సర్వేలో కూడా ఇదే పరిస్థితి వెల్లడయింది. చదువుల విషయంలో ఒత్తిడి, భయాలు, పాఠశాలల్లో ఉత్సాహపూరిత వాతావరణం లోపించడం వల్ల విద్యార్థులు ఆసక్తి చూపకుండా వెనుకబడిపోతున్నారు. ఒకపక్క ప్రైవేట్ పాఠశాలలు పెరిగిపోతుండడం, ఇంకొక ప్రభుత్వ విద్యావిధానంలో నాణ్యత ప్రమాణాలు తగ్గుతుండడంతో ప్రభుత్వ పాఠశాలల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఎందుకీ పరిస్థితి దాపురిస్తున్నది. కారకులెవరు? కారణాలు ఏమిటి?అనేది అటు అధికార వర్గాలకు కానీ, ఇటు పాలకులకు కానీ తెలియని విషయం కాదు. అయినా ఈ విద్యావ్యాపారానికి అడ్డుకట్టవేయలేకపోతున్నాయి. ప్రతి యేడాది విద్యాసంవత్సరానికి ఎంతో ముందుగానే ప్రవేశాల పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేసుకుంటున్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి సంబంధించి జనవరి నుంచే ప్రవేశాల పేరుతో వసూళ్లు ఆరంభమయ్యాయి. దీనిని అడ్డుకునేందుకు ప్రభుత్వాలు ఏమీచేయడం లేదని చెప్పడంలేదు. చట్టాలు చేస్తున్నారు. చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. కానీ ఆచరణకు వచ్చేసరికి అవి కాగితాలకే పరిమితం అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో పరిశీలించినా యేటా వేలాది కోట్ల రూపాయలు ఈ విద్యావ్యాపారంలో చేతులు మారుతున్నాయి. అన్ని పాఠశాలలకు కలిపిఒకటో తరగతిలో దాదాపు నలభైలక్షల మందికిపైగా చేరుతున్నారు. వీరిలో యాభైశాతం కూడా ఉన్నత విద్యకు చేరుకోవడంలేదు. రకరకాల కారణాలతో ప్రాథమిక విద్య దశలోనే చదువులకు స్వస్తిచెప్తున్న లక్షలాది మంది బాలబాలికలున్నారు. ప్రభుత్వాలు బడిబాట అంటూ మళ్లీ పాఠశాలల్లో చేర్పించే ప్రయత్నం చేస్తున్నా వారు ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా పాఠశాలల్లో కనీస వసతుల కొరత తీవ్రంగా కన్పిస్తున్నది. అనేక ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీరు, మరుగుదొడ్లు వంటి వసతులు లేకపోవడంతో ముఖ్యంగా బాలికలు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా అందరికి నాణ్యమైన విద్య అందించాలన్న లక్ష్యం కనుచూపుమేరలో కన్పించడం లేదు. కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశాభివృద్ధికే కాదు మానవజాతి అభ్యున్నతికి విద్య పునాది అనేది నిర్వివాదాంశం. ఆరేళ్ల నుంచి పధ్నాలుగు యేళ్ల వరకు బాలబాలికలందరికి ఉచిత విద్య అందించాలనే కార్యక్రమం పదేళ్లలో పూర్తి చేయాలని స్వాతంత్ర్యం రాగానే పెద్దలు నిర్ణయించారు. ఆ సంకల్పం కాగితాల్లోనే కన్నుమూసింది. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. బాలబాలికలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం దురదృష్టకరం. మారిన పరిస్థితులకు అనుగుణంగా చట్టాలు రూపొందించాలి. ఫీజుల విషయంలో ప్రభుత్వం ఒక నిర్దిష్ట విధానాన్ని ప్రకటించాలి. చట్టాలు తయారు చేయడమే కాదు. వాటి అమలుకు త్రికరణశుద్ధిగా కృషి జరగాలి. విద్యను వ్యాపారంగా మార్చేవారిపై ఉక్కుపాదం మోపాలి.



మనకున్న దానితో సంతృప్తి పడడం సబబే అయినా, మన స్వభావాన్ని మాత్రం సంస్కరించుకోవాలి.

మహాత్మాగాంధీ



బాధ్యతని ఇతరులపై మోపడం కన్నా పంచుకోవడంలోనే ఉపశమనం ఉంటుంది.

జార్జి ఎలియట్

# ప్రజావాక్కు



## పాఠశాలల్లో మొబైల్స్ నిషేధం

ఇంగ్లాండ్‌లోని రిషి సునాక్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో మొబైల్ ఫోన్లపై నిషేధం విధించింది. ఇందుకు సంబంధించి ఉత్తర్వులు ఇచ్చినట్లు యూకే విద్యాశాఖ సెక్రటరీ గిలియన్ కీగన్ పేర్కొన్నారు. విద్యార్థులు పాఠశాలకు రాగానే పాఠశాల సిబ్బంది తనిఖీ చేసి వారివద్ద ఉన్న మొబైల్స్‌ను తీసుకొని భద్రపరిచి పాఠశాల వదిలి వెళ్లేటప్పుడు ఇచ్చే అవకాశం కల్పించారు. పాఠశాలలు పిల్లలు చదువుకునే ప్రదేశాలు. పాఠశాలల్లో పిల్లలకు మొబైల్స్ అవసరం లేదు. వారి చేతుల్లో మొబైల్స్ ఉంటే ఏకాగ్రత దెబ్బతిని విద్యకు ఆటంకం కలుగుతుంది. ఉపాధ్యాయులకుసమస్యలు తెచ్చిపెడతాయి. ఇప్పటికే ఫ్రాన్స్, ఇటలీ, పోర్చుగల్ వంటిదేశాలుపాఠశాలల్లో మొబైల్స్ వాడకంపై ఆంక్షలువిధించి ఉన్నాయి. ఐక్యరాజ్యసమితి కూడా తరగతి గదిలో మొబైల్స్ ఉండరాదని పేర్కొని ఉంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## వయసు పెంచాలి

తెలంగాణ రాష్ట్రంలో 563 పోస్టుల భర్తీకి టిఎస్‌పిఎస్‌సి గ్రూప్-1 నోటిఫికేషన్ వెలువరించింది. ఈ విషయం నిరుద్యోగులకు సంతోషం కలిగించేదే అయినప్పటికీ చాలా మందికి వయోపరిమితి సమస్య వచ్చిపడింది. నోటిఫికేషన్‌లో సుమారు 30 శాతం పోస్టులు యూనిఫాం సర్వీస్ పోస్టులే ఉండడం, ఈపోస్టులకు గరిష్ట వయోపరిమితిని 35 సంవత్సరాలుగా నిర్ణయించడంతో చాలామంది అవకాశం కోల్పోతున్నారు. తెలంగాణ ఉద్యమకాలం నుండి గ్రూప్-1 నోటిఫికేషన్‌రాలేదు. స్వరాష్ట్రంలోవచ్చిన నోటిఫికేషన్‌లో వయసు మీరిన దృష్ట్యా 150పోస్టులకు అవకాశం లేకుండాపోతుంది. కావున ప్రభుత్వం అన్ని పోస్టులలాగే యూనిఫాం పోస్టులకు కూడాగరిష్ట వయోపరిమితిని 46 సం॥రాలకు పెంచాలి.

-శాగ శ్రీనివాస్, చిన్న పెండ్యాల, జనగామజిల్లా

## ఆరు గ్యారెంటీలు అమలు జరగాలంటే..

బి.ఆర్ఎస్ ప్రభుత్వ ఖజానాలో డబ్బులు మిగిల్చి ఉంటే ఇప్పటికిప్పుడు నాలుగు గ్యారెంటీలు అమలు చేసి ఉందురు. అయితే బి.ఆర్.ఎస్అధికారంలో ఉన్న వాళ్లు దుబారా ఖర్చులు బాగాచేశారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఖాళీఅయిన ఖజానాను అప్పులను అప్పగించి అధికారం నుంచి తప్పుకున్నారు.

-మిథునం, హైదరాబాద్

## కఠిన శిక్షలు విధించాలి

తెలంగాణరాష్ట్రంలో కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు ఇటీవలి కాలంలో లంచాలు తీసుకుంటూ పట్టుబడడం పరిపాటిగా మారింది. ఇటువంటి పద్ధతి ఇలానే కొనసాగితే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోఇటువంటి ఘటనలే చోటుచేసుకుంటాయి. ప్రతి నెల చేసిన పనికి తగిన జీతం తీసుకుంటూ, ప్రభుత్వ పరంగా ఇతర సౌకర్యాలు అన్ని పొందుతూ విలాసవంతమైన జీవితాన్ని గడుపుతూ కూడా ఇటువంటి అక్రమాలకు పాల్పడడం సిగ్గుచేటు. లంచాలు తీసుకొని పట్టుబడి జైలుకి వెళ్లిన కొద్ది రోజుల్లోనే రాజకీయ నాయకుల అండదండలతో మళ్లీ బెయిల్ మీద బయటికి వచ్చి అదేపనితీరును పనుల్లో ప్రదర్శిస్తున్నారు. కాబట్టి ఇటువంటి వారికి కోర్టులు కఠినమైన శిక్షలు విధించాలి. ఇందుకోసం చట్టాల్లో సమూల మార్పులు తీసుకురావాలి.

-కె.శ్రావణ్, హైదరాబాద్

## షోకాజు నోటీసులు ఇవ్వడం తగదు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరుజిల్లాలో స్కూళ్లలో టాయిలెట్ ఫొటోలు, మిడ్ డే ఫొటోలు, అప్లోడ్ చేయలేదని, మధ్యాహ్న భోజనాన్ని కొంతమంది విద్యార్థులు తీసుకోవడం లేదని తదితరపలు చిన్నకారణాలతో ఇటీవల కాలంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులకు షోకాజు నోటీసులుజిల్లా విద్యాశాఖ జారీ చేసింది. నెల్లూరు జిల్లాలో ప్రతి చిన్న కారణాన్ని ఉపాధ్యాయులు తప్పిదంగా చూపుతూ, నెట్‌వర్క్ సమస్యలు, విద్యార్థుల వ్యక్తిగత సమస్యలు దృష్టిలో పెట్టుకోకుండా ప్రతి దానికి ప్రధానోపాధ్యాయులను బాధ్యులనుచేయడం, వారికి నోటీసులు ఇవ్వడం సమంజసంకాదు. నెల్లూరుజిల్లాలో 163మంది ప్రధానోపాధ్యాయులకు, ఇచ్చిన నోటీసులు తక్షణం ఉపసంహరించుకోవాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

## రైతు సమస్యలను పట్టించుకోండి

ప్రపంచవ్యాప్తంగా రైతులు ఎందుకు రోడ్డు ఎక్కుతున్నారు అని ఆలోచించుకోవాల్సిన సందర్భంఇది. ఐరోపాలో ఒకప్పుడు కూరగాయల సంక్షోభంఒకవైపు, యుద్ధమేఘాలు మరోవైపు, ఎర్ర సముద్రం వ్యాప్తంగా వీస్తున్న వ్యతిరేక పవనాలు మరొకవైపు భారతదేశవ్యాప్తంగా 30 నెలలపాటు సాగిన మహారైతు ఆందోళన తెలియపరిచేది ఏమిటి? ఆర్థిక అభివృద్ధి నమూనా అని మాత్రమేకదా. 2024లో నమోదు అయిన అతి తక్కువ జాతీయ ఆదాయం మరోవైపు ప్రాథమిక రంగంపైన దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని తెలియచేస్తున్నాయి.

-భారత అవినాష్ భవాని, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఆధ్యాత్మిక ముసుగులో నకి'లీలలు'

*ఒక నకిలీ బాబాపై ఒక ప్రాంతంలో చర్యలు తీసుకుంటే శిక్షలు అనుభవించి కూడా కొన్ని సందర్భాల్లో తిరిగి మరో ప్రాంతానికి వెళ్లి తమ స్థావరాలను ఏర్పర్చుకుంటున్నారు. ఏదిఏమైనా కులమత,వర్గ, వైషమ్యాలతో విచ్ఛిన్నకర, విపరీత ఆలోచనా విధానాలు, కక్షలు కార్పణ్యాలు, స్వార్థంతో అతలాకుతలమైన, అట్టుడికిపోతున్న మానవ హృదయ ఊహారాల్లో నుండి తమస్సును తరిమికొట్టి మనస్సును నింపి మనిషిని మనిషిగా మనడానికి మార్గోపదేశం చేసే అత్యంత పవిత్రమైన గౌరవప్రదమైన స్వామీజీల,బాబాల వ్యవస్థలోకి ఇలాంటి చీడపురుగులు ప్రవేశించడం అత్యంత దురదృష్టకరం, బాధాకరం.*

**దామెర్ల సాయిబాబ**

సర్వమానవులు నిత్యంజీవన పోరాటంలో ఏదో విధమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటుంటారు. ఎండకు ఎండని, వానకు తడవని మానవుడు ఎలా ఉంటాడో కోరికలు లేని మనిషి లేడనే చెప్పొచ్చు. కోరికలు పెరిగే కొద్దీ మనశ్శాంతి కరవుకాక తప్పదు. వారి వారి స్థాయిని బట్టి అవసరాలను బట్టి కోరికలు పెరుగుతూ ఉంటాయి. అందుకే అంటారు 'ధనము కలిగిన వానికి ధనము దాచుట రంధి (వ్యధ), ధనములేకున్ననూ పొట్టరంధి, సంతుకలిగిన వానికి సాకలేకను రంధి, సంతులేకున్ననూ చాలరంధి...'అలా పలురకరకాల సమస్యలతో,కోరికలతో,వ్యధలతో మనశ్శాంతి కరవైన పరిస్థితుల్లో ఆధ్యాత్మికం,భక్తి ముఖ్యంగా స్వామీజీల ఉపన్యాసాలు, ప్రవచనాలతో తమతమ సమస్యలకు పరిష్కారం దొరికి కొంతమేరకైనా ప్రశాంతత లభిస్తుందన్న ఆశతో స్వామీజీలను, బాబాలను ఆశ్రయిస్తుంటారు. భారతీయ ఆధ్యాత్మిక వాహినిలో స్వామీజీలు, గురువుల పాత్ర మహోన్నతమైంది. రాముడి పదసన్నిధి వైభవాన్ని కీర్తనలుగా పాడి తాను తరించి కోట్లాది ఆధ్యాత్మిక హృదయాల్లో త్యాగయ్య చిరంజీవిగా నిలిచారు. అలాగే తిరుమల వెంకటేశ్వరున్ని అనితర సాధ్యంగా కొలిచి అన్నమయ్య చరిత్రాత్ముడయ్యాడు. ఎందరో స్వామీజీలు, పీఠాధిపతుల చరిత్ర చూసినా మనల్ని తరింప చేసేందుకు అవతరించిన మానవ మూర్తులుగా సాక్షాత్కరిస్తారు. ఇలాంటి తులసీవనంలో గంజాయి మొక్కలుకూడా మొలకెత్తడం అత్యంత దురదృష్టకరం. ప్రజల తపనను,ఆరాటాన్ని కొందరుస్వార్థపరులు స్వామీజీల అవతారం ఎత్తి ప్రజలను మోసం చేయడమేకాక చేయరాని, చేయకూడని పనులు కూడా చేస్తున్నారు. అందరు స్వామీజీలు, బాబాలు అలా చేస్తున్నారని చెప్పడంలేదు. ఇప్పటికీ త్రికరణశుద్ధిగా దైవాన్ని నమ్ముతూ ఆధ్యాత్మిక ప్రసంగాలు చేసేవారు అనేక మందిఉన్నారు. కానీ ఈ నకిలీ స్వాములు, బాబాల సంఖ్య అంతకంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించే అంశం. ఇదికూడా ఒక వ్యాపారంగా మారిపోయింది. పెద్దగా పెట్టుబడి లేకుండా కుబేరులుగా మారడానికి ఇది దగ్గర దారిగా కొందరు ఎంచుకుంటున్నారు. దీనికి కావాల్సిందల్లా ప్రజల నమ్మకం, విశ్వాసం, బలహీనతలే. అవే పెట్టుబడులు. ప్రజల బలహీనతల నాడిని పట్టుకొని విశ్వాసం కలిగించగలిగితే కనకవర్షం కురిసినట్లే. దీనికి కనీసం అర్హతలు అంటూ ఏమీలేవు. వయసుతో నిమిత్తం లేదు. రాత్రికిరాత్రే కాషాయ వస్త్రాలు ధరించి తెల్లవారేసరికి స్వామీజీలుగా, బాబాలుగా అవతరించవచ్చు. చిన్న పరిశ్రమ పెట్టాలన్నా, మరేచిన్న దుకాణం పెట్టాలన్నా ఎన్నో లైసెన్సులు, మరెందరో అధికారులచుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తుంది. దీనికి అలాంటి ఇబ్బందులు ఏమీ లేవు. అనుమతులు కానీ, లైసెన్సులు కానీ అవసరం లేదు. నాయకులనో, అధికారులనో తమ దారికిమళ్లించుకోగలిగితే ప్రభుత్వపరంగా రాయితీలపై భూములు పొందవచ్చు. అందుకే ఎక్కడపడితే అక్కడ బాబాలు, స్వామీజీలు వెలుస్తున్నారు. కొన్ని గ్రామాల్లో అయితే కనీసం తమ పేరు కూడా తాము రాసుకోలేనివారు కాషాయ వేషధారణతో ఏవేవో చెప్పి ప్రజలను నమ్మిస్తున్నారు. దక్షిణతాంబూలాలతోపాటు పాద పూజలు చేయించుకుంటున్నారు. అలాంటి వారుచేసే కొన్ని వికృత చేష్టలు అమాయక ప్రజల ప్రాణంమీదకు తెస్తున్నాయి. తమ మంత్రాలతో రోగాలను నయం చేస్తామంటూ కింద పడేసి తొక్కడం,వాతలు పెట్టడం, ఇష్టానుసారంగా కొట్టడం, ఒకటేమిటి వారికితోచిన అటవీక చర్యలన్నీ చేస్తున్నారు. ఇదంతా చిన్న,చిన్న చోటస్వాముల లీలలు. ఏదైనా సంఘటన జరిగి ఫిర్యాదు అందితే పోలీసులు రంగప్రవేశం చేసి కేసులు పెట్టి వారిని అరెస్టు చేయడం,ఆతర్వాత మరచిపోవడం సర్వసాధారణమైపోతున్నది. ఇక బడాస్వాముల సంగతి వేరు. వారి కార్యకలాపాలు, సంపాదన కూడబెట్టిన కోట్లాది

**ఒక్క మాట**

రూపాయల ఆస్తులుచూస్తుంటే ఆశ్చర్యం కలగకతప్పదు. వారు సల్పుతున్న రాసలీలు, అమ్మాయిల ఎగుమతులు, గంజాయి, కొకైన్ వంటి మాదకద్రవ్యాల వ్యాపారం తదితరాలు బయటపడుతుంటే 'ఛీ' వీరా మన స్వాములు, వీరికా ఇంతకాలం మనం పూజలు చేశామని భక్తులే చీదరించుకుంటున్నారు. కొందరు దేశాన్ని విడిచి పలాయనమంత్రం పఠిస్తున్నారు. అలా వెళ్లిన వారిలో ఒకరు ఏకంగా ఒకద్వీపానికి రారాజుగా ప్రకటించుకున్నారు. కిడ్నాప్, అత్యాచారంలాంటి అభియోగాలతో 2019లో భారత్ నుంచి పారిపోయిన నిత్యానంద స్వామి యునైటెడ్ స్టేట్స్ ఆఫ్‌కైలాస్ (యుఎస్‌కె) అంటూ ఒక దేశాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. చివరకు ఐక్యరాజ్యసమితిలో జరిగిన కీలక సమావేశంలో ఈ కైలాస్ దేశ ప్రతినిధిగా ఒక మహిళ హాజరుకావడమే కాదు ప్రసంగించడం ఆశ్చర్యం కలిగించింది. ఇంజినీరింగ్ డిప్లొమా కోర్సును మధ్యలో వదిలేసి ఆధ్యాత్మిక గురువుగా అవతారం ఎత్తారు. దేశంలోని అతిపెద్ద రాజకీయ నాయకులతో ఆయన సంబంధాలు ఏర్పడ్డాయి. ఇన్ని లక్షలాది మంది ఆరాధించే గురువు ఒక సినీనటితో చేసిన రాసలీలలు టీవీల్లో ప్రసారం కావడంతో కొంతవరకు ఆయన ఏమిటో బయటకువచ్చింది. అయితే ఆయనను అప్రతిష్టపాలు చేసేందుకు బ్లాక్‌మెయిల్ చేసేందుకు ఇది సృష్టించారన్నది మరికొందరి వాదన. ఇదేదో ఆయన ఒక్కడే కొత్తగా చేయలేదు. ఎంతోమంది స్వామీజీల ముసుగులో ఇలాంటి కార్యక్రమాలు చేస్తూపట్టుబడి, జైలుకు వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో పేరొందిన ఒక స్వామీజీని ఆరుగురు యువతులతో రెడ్‌హ్యాండెడ్‌గా పోలీసులు పట్టుకున్నారు. ఆ ముసుగులో ఆయన దాదాపు రెండువందల మందికిపైగా యువతులను విలాసవంతమైన హోటళ్లకు సరఫరా చేసేవారని పోలీసుల దర్యాప్తులో బయటపడింది. ఆయన చరిత్రను ఒకసారి పరిశీలిస్తే స్వామీజీ వేషంలో ఎంత సులభంగా మోసం చేసి కోట్లు ఆర్జించవచ్చో ఆచరణలో చేసి చూపెట్టాడు. ఉత్తరప్రదేశ్‌లోని చిత్రకూట్‌మి ప్రాంతం నుండి కట్టుబట్టలతో ఢిల్లీకి వచ్చి చాలా సంవత్సరాలపాటు ఒక హోటల్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేశారు. ఆ తర్వాత కొంతకాలం మసాజ్ సెంటర్‌లో పనిచేసి అదేమీ లాభదాయకంగా లేకపోవడంతో స్వామీజీ అవతారంఎత్తాడు. అంతే ఆయన స్టార్ ఒక్కసారిగా తిరిగిపోయింది. పదేళ్లు తిరగకుండానే వందల కోట్లకు అధిపతి అయ్యాడు. ఒకటి, రెండుసార్లు పట్టుబడినా తన పలుకుబడి, డబ్బును ఉపయోగించి బయటపడ్డాడు. తమిళనాడులో ఒక స్వామీజీ అనేక మానభంగాలు, హత్యానేరం కింద జైలుపాలయ్యాడు. అవశేష ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఒక స్వామీ నకిలీ నోట్లు, నీలిచిత్రాలతోపట్టుబడ్డాడు. ఇలా రాసుకుంటూపోతే ఎన్నో సంఘటనలు ఎందరో నకిలీ బాబాలను, స్వామీజీలను ఉదహరించవచ్చు. ఇవన్నీ బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసి వెలుగులోకి వచ్చిన సంఘటనలు మాత్రమే. మూడో కంటికి తెలియకుండా, తెలిసినా బయటపడకుండా నిరాటంకంగా కొనసాగుతున్న దొంగబాబాలు, స్వామీజీలు ఎందరో ఉండొచ్చు. కానీ ఆయాప్రాంత ప్రజలకుమాత్రం వీరి గురించి కొద్దోగొప్పో తెలిసే ఉంటుంది. అన్నింటికంటే దురదృష్టకరమైన విషయం ఏమిటంటే కొందరునాయకులు,అధికారులు, ముఖ్యంగా పోలీసు అధికారులు, విఐపిలు ఇలాంటి వారికి భక్తులుగా మారి పాదపూజలు చేయడంతో సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. నమ్మకం, విశ్వాసం, భక్తిశ్రద్ధలనేవి వారివారి వ్యక్తిగతం. అందులో మరో అభిప్రాయానికి తావు లేదు. వారికి ఎలాంటి ఉద్దేశ్యాలు ఉండకపోవచ్చు. కానీ విఐపిల రాకను, వారు చేసే పూజా కార్యక్రమాలను ముందుగానే మీడియా ప్రతినిధులకు తెలిపివిస్తృత ప్రచారం చేసుకుంటున్నారు. సామాన్యుల్లో విశ్వాసం పెంచేందుకు వీటిని ఎంతగానో ఉపయోగించుకుంటున్నారు. పెద్ద పెద్ద అధికారులు, నేతలే కాళ్లమీదపడి మొక్కుతుంటే మనమెంతఅని సామాన్యులు క్యూలు కడుతున్నారు. దీంతో ఈ నకిలీ బాబాలకు ఎక్కడలేని ప్రాధాన్యత సంతరించుకుంటుంది. ఇది రాను రాను విస్తరిస్తున్నది. దీనికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటివరకు అరికట్టేందుకు ఎలాంటి చట్టాల్లేవు. మోసం చేసినప్పుడు బాధితులు పోలీసులదృష్టికి తీసుకు వెళ్లినప్పుడు చీటింగ్‌కేసుపెట్టి చేతులు దులుపుకుంటున్నారే తప్ప నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. అందుకే ఒక నకిలీ బాబాపై ఒక ప్రాంతంలో చర్యలు తీసుకుంటే శిక్షలు అనుభవించి కూడా కొన్నిసందర్భాల్లో తిరిగి మరో ప్రాంతానికివెళ్లి తమ స్థావరాలను ఏర్పర్చుకుంటున్నారు. ఏదిఏమైనా కులమత,వర్గ,వైషమ్యాలతో విచ్ఛిన్నకర, విపరీత ఆలోచనా విధానాలు,కక్షలు కార్పణ్యాలు,స్వార్థంతో అతలాకుతలమైన, అట్టుడికిపోతున్న మానవ హృదయ కుహారాల్లోనుండి తమస్సును తరిమికొట్టి మనస్సును నింపి మనిషిని మనిషిగా మనడానికి మార్గోపదేశం చేసే అత్యంత పవిత్రమైన గౌరవప్రదమైన స్వామీజీల,బాబాలవ్యవస్థలోకి ఇలాంటి చీడపురుగులు ప్రవేశించడం అత్యంత దురదృష్టకరం,బాధాకరం. ●

# పార్టీల ఉనికిని శాసిస్తున్న ఉచిత పథకాలు!

**జోస్యుల వేణుగోపాల్**

దేశంలో పేదరికం, అసమానతలు తొలగడం కోసం రిజర్వేషన్ల పేరుతో మొదలై పార్టీలకు ఓటు బ్యాంకులుగా అంచెలంచెలుగా రచించిన వినూత్న ఉచిత పథకాలు విశ్వరూపం దాల్చి, కేంద్ర,రాష్ట్రాల ప్రభుత్వాలు లక్షలకోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోతున్నా, ఆర్థిక మాంద్యంతో అల్లాడిపోతున్నా, రూపాయి విలువ పడిపోతున్నా, అధికారి అందలాన్ని కాపాడుకోవడం కోసం అమలు చేయక తప్పనిసరి పరిస్థితి. ఎవరు అధికారంలోకి రావాలన్నా, అంతకుమించి అనాల్సి వస్తోంది. పదిసంవత్సరాల పాటు రిజర్వేషన్లు కొనసాగిస్తే పేదరికం పోతుందన్న ఆనాటి పెద్దల ఆలోచనలు క్రియాశూన్యతతో ఈ దేశంలో నలభైశాతం జనాభా ఇంకా కటిక పేదరికంలోనే మగ్గుతున్నారు. నాణ్యతలేని సరుకులు అరకొరగా చౌకడిపోల ద్వారా దేశవ్యాప్తంగా పంపిణీ జరుగుతున్నా అది పేదరికాన్ని రూపుమాపలేదు. చౌక డిపోల ద్వారా కొన్ని ఉచితంగాను, కొన్ని అతి తక్కువ ధరల్లోను నాణ్యమైన సరుకులు నిబద్ధతతో పంపిణీ జరిగి ఉన్నట్లయితే ప్రజలకు ఆర్థిక స్వావలంబన ఏర్పడి నేడు ఉచితాలకు ఎగబడే పరిస్థితి ఉండేది కాదు. స్వాతంత్ర్యానంతర 75 సంవత్సరాల సుదీర్ఘకాలంలో ఎక్కువ కాలం పరిపాలించిన కాంగ్రెస్ 'గరీబీ హటావో' 20 సూత్రాల లాంటి నినాదాలు కాగితాలకు పరిమితమైన దేవతావస్త్రాలే. ఉపాధి, ఉద్యోగాల కల్పనపై ఏ ప్రభుత్వాలు సరైన దృష్టి సారించలేదు. సుదీర్ఘకాలం తర్వాత కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనేక రాష్ట్రాలలోని ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి వచ్చాక టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో ప్రభుత్వ విధి విధానాలు, ప్రభుత్వాల బడ్జెట్ కేటాయింపులు,అధికారపు



అలసత్వాలు, ప్రచారార్భాటాలు ప్రజలందరికీ పూర్తిగా అవగాహన అవుతున్నాయి. ప్రభుత్వాలకు జవాబుదారీతనం తప్పనిసరి అయింది. జాతీయ స్థాయిలో కూడా కేంద్ర ప్రభుత్వ మనుగడకు కూడా ఉచితాలు తప్పనిసరైనాయి. ప్రభుత్వాల నుంచి ఎంతో ఆశిస్తున్న ప్రజలకు ఆంధ్రప్రదేశ్‌లో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాత కొత్త ఆలోచనలతో ఉచిత పథకాలనేవి చాలావరకు చేరువ చేశారు. ప్రభుత్వం పూనుకుంటే ప్రజలు ఏమేరకు లబ్ధిపొందగలరో అందరికీ అర్థమయింది. కానీ ఉచిత పథకాలకు అలవాటు పడ్డ ప్రజలు ఉపాధి కల్పనను ప్రశ్నించడం మానేశారు. తాత్కాలిక ప్రయోజనాల కోసం అర్రులు చాస్తున్నారు. దిగువ మధ్యతరగతి కుటుంబాల వారంతా కుటుంబ పోషణకు దాదాపు ఉచితాల మీదనే ఆశపెట్టుకుని బతుకుతున్నారు. కాబట్టి ఏ ప్రభుత్వం ఏర్పడితే తమకు ఉచిత పథకాల లబ్ధి చేకూరుతుందో అని మాత్రమే ప్రజలు ఆలోచిస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో రికార్డు స్థాయిలో రెండు లక్షల యాభైవేల కోట్ల రూపాయల పైన పేదల ఖాతాల్లో నేరుగా జమ అయి బిలోప్రావర్టీ వర్గాల వారు బాగా లబ్ధిపొందారు. ఢిల్లీ, కర్ణాటక, తెలంగాణా, తమిళనాడు ఇలా ఇంకా దేశంలోని చాలా రాష్ట్రాలు కూడా ఆంధ్రప్రదేశ్‌లోని పథకాలను అధ్యయనం చేసి వాటిని అమలు చేసి అధికార పీఠాన్ని సుస్థిరం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల మనసుల్లో నాటుకుపోయిన ఈ అనుచిత లబ్ధి ఆలోచనను ఒడిసిపట్టిన రాజకీయపార్టీలు ఉచిత వరాల జల్లులకు గ్యారంటీ పత్రాలు ముద్రించి మరీ ప్రజలకు నమ్మకం కలిగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల సమయంలో ఒకరికి మించి మరొకరు ఇస్తున్న హామీలు సహేతుకమైనవేనా, ఆచరణ సాధ్యమైనవేనా, వీటిని ప్రోత్సహించాల్సిన అవసరముందా అన్నప్రశ్నలు పక్కనబెడితే ఏ పార్టీ అయినా 'అంతకు మించి' అనే హామీ ఇవ్వగలిగితేనే మనుగడ సాగిస్తుందనే విషయం అందరు రాజకీయ నాయకులు గ్రహించారు. ●

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం అవసరం

**డాక్టర్. కోలాహలం రామ్ కిషోర్**

మన రాజ్యాంగం భారత్‌ను రాష్ట్ర యూనియన్‌గా స్పష్టంగా నిర్వచించింది. కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికార విభజన చేస్తూ కేంద్రానికి కీలకమైన ఎక్కువ ఆదాయం వచ్చేశాఖలను కేంద్ర జాబితాలో చేర్చింది. ఖర్చుతో కూడిన పరిమిత అధికారాలనే రాష్ట్రాలకుఇచ్చింది. ఉమ్మడి జాబితాలోని అంశాలలో కూడా కేంద్రానికి, రాష్ట్రాలకు చట్టాలను చేసుకొనే అధికారాలను సమంగా ఇస్తూ ఒకవేళ వాటి మధ్య ఘర్షణ వస్తే మాత్రం కేంద్రంమాటే చెల్లుబాటు అయ్యేలా పెత్తనం అప్పగించింది. వీటితోపాటుపై మూడు జాబితాలలో చేర్చని అధికారాలను అవశిష్ట అధికారాల పేరుతో కేంద్రానికే అధికారాలను ఇచ్చింది. అనేక ఆదాయ వనరులను,విశేష పరిపాలనా అధికారాలనూ అనుభవిస్తూ కూడా కేంద్ర ప్రభుత్వాన్ని పాలించే రాజకీయ పార్టీలకు సంతృప్తి ఉండటం లేదు. వాటి అధికార దాహం చల్లారటం లేదు. కేంద్రానికి ఆదాయం ప్రధానంగా రాష్ట్రాల నుండే వస్తుంది. చట్టప్రకారం కేంద్ర ప్రభుత్వ ఆదాయంలో నుండి రాష్ట్రాలకు చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా రావాల్సిన నిధులు రాష్ట్రాలకు పంపిణీ చేసే బాధ్యతను రాజ్యాంగం కల్పించింది. అయినా కేంద్ర ప్రభుత్వాలు విపక్షాలు పాలించే రాష్ట్ర ప్రభుత్వాలను తమకు గల విశేష అధికారాలతో, అన్యాయాలతో తమ గుప్పిటలో ఉంచుకోవటానికి కృషి చేస్తున్నాయి. గవర్నర్ల వ్యవస్థను తమ ఏజెంట్లుగా ఉపయోగించుకొని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను పరోక్షంగా వేధిస్తున్నాయి. విపక్ష రాష్ట్రాలకు వచ్చే ఆదాయానికి గండికొడుతూ కేంద్రమే వసూలు చేసుకుంటుంది. అందుకు విపక్ష ముఖ్యమంత్రులు ఆందోళన బాటపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ అధినేతల నినాదాలతో మొన్న ఢిల్లీలోని జంతర్ మంతర్ దద్దరిల్లింది. మొన్న విపక్ష ముఖ్యమంత్రులు నిరసన దీక్షలతో దేశరాజధాని హోరెత్తింది. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం శివకుమార్ ధర్నాచేశారు. తమిళనాడుకు చెందిన డీఎంకే, దాని మిత్ర పక్షాలు, ఎంపీలు సంఘీభావం తెలిపారు. ఆ తర్వాత కొద్దిసేపటికి కేరళ సీఎం విజయన్ కేంద్రం తీరుపై చేపట్టిన నిరసన కార్యక్రమానికి ఢిల్లీ,పంజాబ్ ముఖ్యమంత్రులు జత కట్టారు. ఇండియా కూటమిలోని కాంగ్రెస్ పార్టీల నేతలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్నవేళ, విపక్షాల సమరోత్సాహం కూడా ఈ నిరసనలకు ఒక ప్రధాన కారణం. అయితే, కేంద్ర-రాష్ట్రాల మధ్య ఉన్న ఆదాయ పంపిణీపై ఏర్పడిన తగాదాలు ఈ నిరసనకు మూల కారణం అయిందనే విషయం తెలిసిందే. ఈపోరు అంతిమంగా ఉత్తర-దక్షిణ భారతదేశం సమస్యలుగా పరిణమించే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ సమస్య ఇప్పుడికిప్పుడు పుట్టుకొచ్చిందికాదు. ఇటీవల సంవత్సరాలలో ముఖ్యంగా కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత శృతిమించింది. అత్యధిక పన్ను వసూళ్లలో అధిక ఆదాయం సమకూర్చే దక్షిణాది రాష్ట్రాలు తమ వాటాలో అరకొరగా నిధులు పొందుతూ ఉంటే, అంతంత మాత్రమే ఆదాయం కలిగిన ఉత్తరాది బిజెపిరాష్ట్రాలు కేంద్రపక్షపాత పాలనతో అధిక నిధులను కాజేసుకుపోయే అన్యాయ ధోరణి ఇందుకు కారణం. ఒకవైపు జనాభాను అదుపులోఉంచుతూ, అధిక ఉత్పాదకతను సాధించి, బోలెండత పన్ను వసూళ్లు చేయటమే మేము చేసిన నేరమా! అని దక్షిణాది రాష్ట్రాలు వేస్తున్న ప్రశ్నలకు ఏ కేంద్ర ఆర్థికమంత్రి వద్ద సహేతుక సమాధానం లేదు. కేంద్రప్రభుత్వం విపక్షాలను ఉద్దేశపూర్వకంగా అణచివేస్తుంది. అనే భావన దక్షిణాది రాష్ట్రాల్లో పాతుకుపోయింది. ఈ సమస్యకు తక్షణ పరిష్కారం కావాలి. సీఎంలు ఆందోళన బాట పట్టడంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అసహనం వ్యక్తంచేశారు. ఫైనాన్స్ కమిషన్ నిర్ణయం ప్రకారమే అంతాజరుగుతుందని అందులో తమప్రమేయం ఉండదని ఆమె చెప్పుకొచ్చారు. అయితే ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్‌ను, ఇతర సభ్యులను తమ పార్టీ అనుచరగణంతో నియమించేది ఎవరు? కేంద్రమే కదా! ఇక ఆ గూటి చిలక వేరే పాట పాడుతుందా? ఇదంతా వేర్పాట్లు ఆలోచన ధోరణి వల్ల జరుగుతుందని బిజెపి కేంద్ర నాయకులు అంటున్నారు. ఈ నిధులు పంపిణీ ప్రస్తుతం 15వ ఆర్థిక కమిషన్ సిఫారసుల పరిధిలో జరుగుతున్నది. అయితే కమిషన్ ఉపయోగించిన సూత్రంపైన సంపన్నరాష్ట్రాలకు ఏకాభిప్రాయంలేదు. రాష్ట్రాలలో ఆదాయాన్ని బట్టి పన్నులు వసూలు చేస్తున్నప్పటికీ పంపిణీ మాత్రం జనాభా ప్రాతిపదికన జరుగుతూఉండడం ప్రస్తుతం వివాదానికి అసలుకారణం. తక్కువ జనాభా కారణంగా,సంపన్న దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. ఆదాయాలు పెద్దగా లేని ఉత్తరాది రాష్ట్రాలోలని జనాభాపెరుగుతూ ఉండటం అవికేంద్రంలో నిధులు అధిక వాటాను పొందగలుగుతున్నాయి. రేపు 'డిలిమిటేషన్' వల్ల తక్కువ జనాభా వల్ల తక్కువ ఎంపీ సీట్లు దక్షిణాది రాష్ట్రాలకు వస్తాయి. ఫ్యామిలీ ప్లానింగ్ అనే గత ప్రభుత్వ పథకాలను దక్షిణాది రాష్ట్రాల వలే అమలు పరచకపోవటం వల్ల ఉత్తరాది రాష్ట్రాల అధికఓటర్లతో ఎంపీలు ఎన్నిక అవుతారు. కేవలం ఉత్తరాది ఎంపీలతో దేశపాలన సాగుతుంది. అప్పుడు దక్షిణాది రాష్ట్రాలు మరింత నష్టపోతాయి. ఇకనైనా కేంద్ర-రాష్ట్ర సంబంధాలను తెగేదాక లాగకూడదు. 16వ ఫైనాన్స్ కమిషన్ అయినా ఏ మేరకు దిద్దుబాటు చర్యలను సూచిస్తుందో వేచిచూడాల్సి ఉంది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కేవలం రాజకీయ కారణాలతో,మొత్తం దక్షిణాది రాష్ట్రాలపట్ల వివక్షత చూపుతుందనేఆరోపణలున్నాయి. ప్రస్తుతం కొనసాగుతున్న నిరసన దక్షిణాదికి చెందిన తమిళనాడు, కేరళ,కర్ణాటక రాష్ట్రాలు పాల్గొంటున్నాయి. కేంద్రం నిధులు విషయంలో అన్యాయానికి గురవుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ కూడా ఉంది. నిధుల విషయమై ఇప్పటికి వరకు గత ప్రభుత్వం కేంద్రంపై అలుపులేని పోరాటం చేసింది. నిపుణులు చెప్పినట్లు కేంద్ర-రాష్ట్రప్రభుత్వాలు సహకారసమాఖ్యా దిశగా ప్రయాణించాలి. ఉత్తర -దక్షిణ ధృవాలుగా కాకుండా ప్రజలంతా భారతీయులే అనేభావంతోముందుకు సాగాలి. ●

05ATP27_05ATP27.qxd 23-02-2024 PM 11:57 Page 1



# కర్ణాటక వార్తలు

## మోదీ హయాంలో ప్రధానిని వ్యతిరేకించినవారిపై సిబిఐ దాడులు

**: ముఖ్యమంత్రి సిద్దరామయ్య**

**బెంగళూరు,ఫిబ్రవరి23,ప్రభాతవార్త ప్రతినిధి:**
దేశంలో బిజెపి కేంద్ర సర్కారును ప్రధాని మోదీని విమర్శించినవారు ఎంతటి వారైనా సరే ఇడి దాడులు జరపాల్సిందే అని అలిఖిత ఆదేశాల వలన జమ్మూకాశ్మీర్ మాజీ గవర్నర్సత్యపాల్మాలిక్ నివాసాలపై శుక్రవారం జరిగిన సిబిఐ దాడులే నిదర్శనమని కర్ణాటక సిఎం సిద్దరామయ్య చెప్పారు.ఆయనఇవాళ ఈమేరకు జమ్మూకశ్మీర్ మాజీ గవర్నర్ నివాసంపై జరిగినా దాడిని ఖండించారు.ప్రధాని మోదీను వ్యతిరేకింరేవారు తమవారు పరాయివారు అనే విచక్షణ లేదని అందరిపైనా నిఘా సంస్థల చేత దాడులు చేయించటమే ఇందుకునిదర్శనమని చెప్పారు.జమ్మూకశ్మీర్లోని పుల్వామా ఏరియాలో జరిగిన ఉగ్రవాదుల దాడుల్లో పదులసంఖ్యలో సైనికులుమృతి చెందటాన్ని సత్యపాల్ మాలిక్ భద్రతాబలగాల నిర్లక్ష్యం అంటూ విమర్శించటమే నాటి జమ్మూకశ్మీర్ గవర్నర్చేసి మహాపాపమని చెప్పారు. కేంద్రసర్కారు ఇకనైనా తన దుష్టబుద్ధిను సరిచేసుకుని సత్యపాల్ మాలిక్పై జరుపుతున్నదౌర్జన్యాలను నిలిపివేయాలని సిద్దరామయ్య డిమాండ్ చేశారు.గత అయిదు సంవత్సరాల్లో వందలాది మంది ప్రతిపక్షనాయకులపై ఇ.డి,సిబిఐ,ఐటి దాడులు జరిగినా కూడా దేశప్రజలు పెదవి విప్పక మోదీ భజనలో మునిగిపోవటం విడ్డూరంగా ఉందని సిఎం అన్నారు.

## బిజెపికు 40శాతం కమీషన్లు

**- సిఎం మరి ముగ్గురికి బెంగళూరు కోర్ట్ సమన్లు**

**బెంగళూరు,ఫిబ్రవరి23,ప్రభాతవార్త ప్రతినిధి:**
నిరుడు విధానసభ ఎన్నికల సమయంలో కర్ణాటక బిజెపి సర్కారు అన్నింటిలోను 40శాతం కమీషన్లు వసూలు చేస్తోందంటూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన పోస్టర్ల పట్ల బెంగళూరు ఎసిఎంఎం కోర్ట్శుక్రవారం సిఎం సిద్దరామయ్య,మరి నలుగురు నాయకులకు సమన్లు జారీ చేసింది.రాష్ట్ర బిజెపి న్యాయవాదుల సంఘం తరపున వినోద్కుమార్ అనే న్యాయవాది దాఖలు చేసిన కేసు పట్ల బెంగళూరు42వ అదనపు మెట్రోపాలిటన్ ఛీఫ్ మేజిస్ట్రేట్ కోర్ట్ నిందితులకు సమన్లు జారీ చేసింది.వచ్చే మార్చి 28న కెపిసిసి అధ్యక్షుడు డికె.శివకుమార్ తదితరులు కోర్టుకు హాజరై తమ వాదనలు వినిపించాలని ఆదేశించారు.నిరుడు విధానసభ ఎన్నికల్లో బిజెపి ఓటమికు ఈ 40శాతంకమీషన్ ఆరోపణలు కూడా ఒక కారణమని బిజెపి నాయకులు పేర్కొంటూ తమపై చేసిన ఆరోపణలకు కాంగ్రెస్వారుసరైన దాఖలాలు చూపలేదని ఆరోపణలను తోసిపుచ్చారు.

## కోలారు జిల్లా మాలూరు ఎంఎల్ఎ కు ఇడి విచారణ

**కోలారు,(మాలూరు),ఫిబ్రవరి23,(ప్రభాతవార్త ప్రతినిధి:**
కోలారు జిల్లా మాలూరు తాలూకా కాంగ్రెస్ శాసనసభ్యుడు కెవై.నంజేగౌడను శుక్రవారం బెంగళూరులో ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అధికారులు విచారణ జరిపారు. వీరు తెలిపినవివరాల మేరకు సదరు నంజేగౌడ కోలారు పాలసమాఖ్య(కోచిముల్) అధ్యక్షుడిగా ఉన్న సమయంలో జరిగిన నిధుల అక్రమాల గురించి ఇ.డి అధికారులు దాడులు జరిపి నంజేగౌడను ఇవాళ విచారణకు హాజరుకావాలని ఆదేశించారు.దీంతోఆయన ఆయన కుమారుడు హరీష్ బెంగళూరు శాంతినగర్లో ఉన్న ఇడి కార్యాలయానికి వచ్చారు.వీరివురిని సుమారుఆరుగంటల పాటు ఇడి అధికారులు విచారణ జరిపి పలు వివరాలను సేకరించారు.

## మంగళూరులో కోస్టగార్డ్ దళాల కవాతు గవర్నర్ చేత ప్రారంభం

**మంగళూరు,ఫిబ్రవరి23,ప్రభాతవార్త ప్రతినిధి:**
కర్ణాటక తీరప్రాంతం గస్తీ దళాలు ప్రజాసేవలో ఎనలేని సేవలు అందిస్తున్నాయని గవర్నర్ థావర్చంద్ గెహ్లోట్ అన్నారు.ఆయన శుక్రవారం మంగళూరు బందరులో తీర రపాంతాలభద్రతా దళాల కోస్టగార్ట్ రైజింగ్ కవాతు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంగళూరు ఉడుపి,కారవారజిల్లాల్లో తీరప్రాంతాల గస్తీను నిర్వహిస్తున్న కోస్టల్ గార్డ్ దళాలు వివిధ రకాల డిమాన్స్ట్రేషన్లు చేశాయి. నౌక మునక సమయంలో ప్రయాణీలను రక్షించేందుకు హెలికాప్టర్ల ద్వారా రెస్క్యూ ఆపరేషన్ డమ్మీ ప్రదర్శన నిర్వహించారు.బోట్లు కానీ నౌకలు మునిగిపోతే తక్షణం ప్రజలను రక్షించేందుకు రంగంలోనికి దిగేలా కోస్టల్ గార్డ్దళాలు సిద్దంగా ఉంటాయని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా పలు రకాల కవాతును తీర భద్రతాదళాలునిర్వహించాయి.

### బెంగళూరు నగరజిల్లాలో గ్రామపంచాయతీ సభలోనే గొడవకు దిగిన సభ్యులు సభ వాయిదా

**ఆనేకల్,( బెంగళూరు నగరం),ఫిబ్రవరి23,ప్రభాతవార్త ప్రతినిధి:**
బెంగళూరు నగరజిల్లాలోని ఆనేకల్ తాలూకా కల్లుబాళు గ్రామపంచాయతీ శుక్రవారం జరిగిన గ్రామపంచాయతీ జనరల్ బాడీ సమావేశం రణరంగంగా మారింది.కల్లుబాళు గ్రామంలో వేసవి ఎద్దడి కారణంగా ప్రజలకు ట్యాంకర్ల ద్వారా త్రాగునీటిని సరఫరా చేయగా దీని బిల్లుల చెల్లింపులో ఒరుపక్షాల సభ్యులు వీరావేశంతో పోట్లాటకు దిగారు.పిళ్లపు నాగరాజు అనే సభ్యుడిపై మరో సభ్యుడు మంజునాథ్ చేయి చేసుకున్నారని వార్తలు గ్రామంలో ప్రచారం జరగటంతో వెంటనే నాగరాజ్ అనుచరులు గ్రామ పంచాయతీ ముందు ధర్నాకుదిగి గ్రామపంచాయతీ కార్యాలయానికి తాళం వేసి ఆందోళన చేపట్టారు. ఈవిషయం తెలుసుకున్న ఆనేకల్ పోలీసులు రంగంలోనిక దిగి ఇరుపక్షాల సభ్యులను శాంతింపజేసి ఆందోళన విరమించుకునేలా చేశారు.బెంగళూరు నగర జిల్లాలో వేసవి కారణంగా పలు గ్రామాల్లో త్రాగునీటి బోర్లు ఎండిపోయి ప్రజలు నీటికోసం అలమటిస్తున్నారు.వీటి పర్యావసానమేట్యాంకర్ల ద్వారా నీటిసరఫరా పంచాయతీలకు వేలల్లో నీటిబిల్లుల దంధా నడుస్తోంది.

## బిజెపి నాయకులకు దేశం గురించి తెలియదా

**- త్యాగాలు బలిదానం చేసిన పార్టీల పట్ల కడుపుమంట దేనికి**
**- ఎంఎల్సి హెచ్.విశ్వనాథ్**

**మైసూరు,ఫిబ్రవరి23,ప్రభాతవార్త ప్రతినిధి:**
త్యాగ బలిదానాలతో దేశానికి స్వాతంత్ర్యాన్ని సంపాదించిన కాంగ్రెస్ పార్టీపట్ల బిజెపి నాయకత్వం విషం కక్కడం బాగోలేదని ఇది జాతీయ పార్టీ సంస్కృతి కానేకాదని బిజెపి ఎంఎల్సి హెచ్.విశ్వనాథ్ విమర్శించారు. ఆయన శుక్రవారం మైసూరులో ఈమేరకు విలేకరులతో మాట్లాడారు.బిజెపి నాయకులు ప్రదానిమోదీనే బారతదేశాన్ని అన్నింటా అభివృద్ధి చేశారని కీర్తించటం సొంతడబ్బా కొట్టుకున్నట్లుగా ఉందని చెప్పారు.బిజెపి అధ్యక్షుడు విజయేంద్ర కాంగ్రెస్ నాయకత్వంపై చేస్తున్న ఆరోపణలు ఆయన వ్యక్తిత్వానికి తగనివని చెప్పారు.ఈ మహానుభావుడి వలనే సిఎం యడ్యూరప్ప జైలుపాలయ్యారని ఆరోపించారు.విజయేంద్ర బిజెపిను కడతేర్చేందుకు వచ్చారనిఆరోపించారు.బిజెపి నాయకలకు దేశచరిత్ర గురించి వక్రభాష్యాలు చెబుతున్నారు ఇది మంచి పద్ధతి కాదన్నారు.దేశ ప్రధానులుజ వహర్లాల్ నెహ్రూ కాలంలో దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిజాయితీగా కృషిచేశారు.ఇందిరాగాంధీ20సూత్రాల పథకంతో దేశంలోని పేదరికాన్ని అరికట్టేందుకు కృషిచేశారు.ప్రధాని రాజీవ్గాంధీ దేశంలో ఐటీ విప్లవానికి తెరలుతీశారు. ఇలాంటినాయకులను కించపరచేలా బిజెపి నాయకత్వం ఆరోపణలు చేయటం తగదని చెప్పారు. బిజెపివారిని మెప్పించేందుకు మాజీప్రధాని దేవెగౌడకూడా బిజెపితో వంతపాడటం ఎంతవరకు సమంజసంగాలేదని అన్నారు.మాజీ ప్రధాని దేవెగౌడ ఇలాంటి తప్పుడు నిర్ణయాలతో తమరాజకీయపు సంధ్యాకాలంలో చెడ్డపేరు తెచ్చుకుంటారని విమర్శించారు. జనతాదళ్ నాయకుల సెక్యూలరిజం ఎక్కడికి పోయిందని నిలదీశారు.

## రాజ్యసభ ఎన్నికల్లో గెలుపు వ్యూహం

**: కాంగ్రెస్పార్టీ సిఎల్పి సమావేశం :డికె.శివకుమార్**

**బెంగళూరు,ఫిబ్రవరి23,ప్రభాతవార్త ప్రతినిధి :**


ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్

ఈనెల 27న బెంగళూరు విధానసౌధలో జరిగే నాలుగు రాజ్యసభ సీట్ల ఎన్నికల్లో కాంగ్రెస్పార్టీ తన వంతు ముగ్గురు అభ్యర్థులను గెలిపించుకునేందుకు క్రాస్ ఓటింగ్ జరక్కుండా చూసేందుకు వ్యూహం పన్నింది.బెంగళూరులో శుక్రవారం విధానసభ సమావేశాలు ముగిసిన వెంటనే కాంగ్రెస్పార్టీ ఎంఎల్ఎలు 135,మరియు అసోసియేట్ ఇండిపెండెంట్ సభ్యులు ముగ్గురిని సిఎల్పీ మీటింగ్కు ఆహ్వానించినట్లు ఉపముఖ్యమంత్రికెపిసిసి అధ్యక్షుడు డికె.శివకుమార్ చెప్పారు.ఆయన ఇవాళ నగరంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.వాస్తవంలోనాలుగుసీట్లకు నలుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా గెలిచే వీలు ఉండగా ఎన్డీయే మిత్రపక్షం జెడిఎస్ గెలిచే సంఖ్యాబలం లేకపోయినా కూడా తన అభ్యర్థిని బరిలోనికి దించిందన్నారు.జెడిఎస్ అభ్యర్థి కుపేంద్ర రెడ్డి కాంగ్రెస్ ఎంఎల్ఎలకు భారీమొత్తంలో నగదు ఆఫర్ చేస్తున్నారని ఆరోపించారుఇప్పటికే మండ్యజిల్లాలోని కాంగ్రెస్ శాసనసభ్యులకు జెడిఎస్ అధిపతిఇతరులు ఫోన్లు చేసి తమ అభ్యర్థికి ఓటువేయాలని బెదిరించారని చెప్పారు.మాకు ఉన్న ఓట్లు చెదిరిపోకుండా చూసుకునేందుకు అవసరమైతే కాంగ్రెస్ శాసనసభ్యులను రిసార్టులకు తరలించే ఆలోచనలో ఉందని ఒక ప్రశ్నకు బదులిచ్చారు. ఈక్షణంలోకాంగ్రెస్కు 138ఎంఎల్ఎల మద్దతు ఉంది. ముగ్గురు ఎంపీలు గెలవటానికి 135ఓట్లు చాలు.అదనంగా ఉన్న ఓట్లను కూడారక్షించుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని శివకుమార్ చెప్పారు.నగరంలో ఈరాత్రి సిఎల్పీ మీటింగ్ జరుపామనిచెప్పారు.భవిష్యత్ కార్యాచరణ అక్కడ చర్చించి ముందుకు వెళతామని డికె.శివకుమార్ చెప్పారు.కాగా బిజెపికూడా ఇప్పటికే లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని నిర్వహించింది.ఇవాళ పార్టీ ప్రముఖ నాయకులతో సమావేశమై ఎన్డీయే తరపున నిలబెట్టిననారాయణసా భాండె,కుపేంద్రరెడ్డి భవిష్యత్ 27న తేలనుంది. ఈరెండు పార్టీల్లో బిజెపికు 66 ఎంఎల్ లు అందులోఇరువురు అసమ్మతీదార్లు, జెడిఎస్కు 19మంది ఓట్ల బలం ఉంది.గెలుపు అభ్యర్థికు మొదటి ప్రయారిటీ ఓటుగా 45మందిశాసనసభ్యులు ఓటు వేయాల్సి ఉంటుంది.రాజ్యసభ ఎన్నికల్లో రహస్య ఓటింగ్కు బదులు తాము ఎవరికి ఓటు వేస్తున్నామో బ్యాలెట్ పేపరును తమ తమపార్టీల ఏజెంట్లకు చూపాల్సి ఉండటంతో ఇక్కడ ఆత్మ ప్రబోదం ఓటు పనిచేసే వీలుంది.

### లోక్సభ ఎన్నికల్లో జయదేవ హృద్రోగ సంస్థ మాజీ డైరెక్టర్ డాక్టర్ మంజునాథ్ పోటీ పట్ల జోరు చర్చ

**బెంగళూరు,ఫిబ్రవరి23,ప్రభాతవార్త ప్రతినిధి:**
త్వరలో జరగబోమే లోక్సభ ఎన్నికల్లో బెంగళూరు సర్కారు జయదేవ హృద్రోగఆసుపత్రి తాజా మాజీ డైరెక్టర్ డాక్టర్ సిఎన్.మంజునాథ్ పోటీ చేస్తారన్న వార్తలు శుక్రవారం నగరంలో గుప్పుమన్నాయి.అయితేఈ వార్తలను డాక్టర్ మంజునాథ్ నిరాకరించలేదు సమర్థించలేదు.మాజీ ప్రధాని హెచ్డి.దేవెగౌడ అల్లుడిగా గుండె ఆపరేషన్లవైద్యుడిగా డాక్టర్ మంజునాథ్ మంచిపేరు సంపాదించుకున్నారు.ఈయన్ని బెంగళూరు గ్రామీణ లోక్సభకు పోటీ చేయించిఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్ సోదరులకు చెక్ పెట్టాలని దళపతులు తీర్మానించారు.జయదేవ గుండె ఆసుపత్రిని దేశంలోనేఅత్యుత్తమ సర్కారీ ఆసుపత్రిగా తీర్చిదిద్దిన ఘనత ఈయనకు ఉంది.ఇటీవల సదరు ఆసుపత్రి డైరెక్టర్ బాధ్యతల నుంచితప్పుకున్నారు.ఇన్నాళ్లు ప్రజా వైద్యుడిగా పేరుపొందిన డాక్టర్మంజునాథ్ సేవలను తమజెడిఎస్ పార్టీకు ఉపయోగించుకోవాలని దళపతి ఈసారి లోక్సభ ఎన్నికల్లో దింపటానికి ప్రయత్నాలు చేస్తుంటే ఎన్డీయే మిత్రపక్షంగా ఉన్న బిజెపి నాయకత్వంకేంద్ర మంత్రి అమిత్షా గురువారం హెచ్డి.కుమారస్వామితో జరిపిన చర్చల్లో డాక్టర్ మంజునాథ్ను బిజెపి అభ్యర్థిగా పోటీకిదించితే ఎలా ఉంటుందని అడగటం భవిష్యత్లో డాక్టర్ మంజునాథ్ బిజెపి అభ్యర్థిగా బరిలోనికి దిగినా ఆశ్చర్యపడాల్సిన పనిలేదు.తాను ఎంపీ ఎన్నికల్లో పోటీ చేస్తారన్న వార్తల గురించి డాక్టర్ మంజునాథ్ స్పష్టీకరణ ఇస్తూ తనను లోక్సభకుపోటీ చేయమని పలువుపు ప్రజలు సంఘ సంస్థలు కోరుతున్నాయని తాను ఈ క్షణం వరకు దీనిగురించి ఆలోచించలేదని ఎలాంటి తీర్మానం చేయలేదని చెప్పారు.

## రాజ్యసభ లోక్సభ ఎన్నికల్లో బిజెపి గెలుపు

**: రాష్ట్ర ప్రముఖులతో విజయేంద్ర సమావేశం**

**బెంగళూరు,ఫిబ్రవరి23,ప్రభాతవార్త ప్రతినిధి :**


ఈస్థానిక మల్లేశ్వరం జగన్నాథభవనంలో బిజెపి నాయకులతో సమావేశమైన ఆపార్టీ అధ్యక్షుడు బివై.విజయేంద్ర.

రాజ్యసభ లోక్సభ ఎన్నికల్లో బిజెపి అనుసరించాల్సిన వ్యూహం గురించి చర్చించేందుకు శుక్రవారం రాజ్య బిజెపి కార్యాలయంలో ప్రముఖ నాయకుల సమావేశం జరిగింది.పార్టీ కర్ణాటక వ్యవహారాల ఇంఛార్జీరాధామోహనదాస్ అగర్వాల్ మరియు పార్టీ అధ్యక్షుడు బివై.విజయేంద్ర సమావేశంలో పాల్గొన్నారు.దీంట్లో 27న అనుసరించాల్సినవ్యూహం గురించి చర్చించారు.దీంతో పాటు కర్ణాటక ప్రభుత్వం గురువారం రాత్రి విపక్షాలు విధానసభలో ఆందోళన చేస్తుండగా ఎవరికి తెలియకుండా గోప్యంగా కేంద్ర సర్కారు పన్నుల నిధుల పంపిణీ పట్ల ఖండనా నిర్ణయం చేయటాన్నిచర్చించారు.సర్కారు ఇదే సమయంలో ఢిల్లీలో అన్ని రకాల పంటలకు కనీస మద్దతుధర అమలు చేయాలంటూ చేసినతీర్మానం గురించికూడా చర్చించారు. సిద్దరామయ్య సర్కారు విపక్షాలను పట్టించుకోకుండా ఏకగ్రీవంగా ఈరెండు తీర్మానాలుచేయటం పట్ల ఇవాళ విధానసభ సమావేశంలో బిజెపి సభ్యులు ధర్నా చేశారు.సర్కారు చర్యలను నిరసిస్తూ వచ్చే సోమవారం రాజభవన్ ఛలో ఆందోళన జరపాలని నిర్ణయించారు. సభలో మాజీ డిసిఎం గోవిందకారజోళ,మాజీ మంత్రులు మాజీ సిఎంలు యడ్యూరప్ప,బసవరాజ్ బొమ్మై నళీన్ కుమార్ కటీల్ ప్రతిపక్ష నాయకుడు ఆర్.అశోకతదితరులు పాల్గొన్నారు.

### వేల్పుమడుగులో రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష

**విడపనకల్లు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**


మాట్లాడుతున్న ఎంపిపి కరణం పుష్పవతి

మండలంలోని వేల్పుమడుగు గ్రామ పంచాయతీలో రెండ వ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార య క్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి కరణం పుష్పవతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా నిపుణులైన వైద్యులతో ప్రజల ముంగిటకే వైద్యసేవలు అందిస్తున్నార న్నారు. దేశ చరిత్రలోనే ఇలాంటి బృహత్తర కార యక్రమాలు నిర్వహించిన దాఖలాలు లేవని ప్రజల గురించి ప్రజల ఆరోగ్యం గురించి ఆలోచిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఒక్కరే అన్నారు. కావునా ప్రజల సంక్షేమంతో పాటు ప్రజలకు ఆరోగ్య భద్రతను కల్పిస్తున్నది వైసిపి ప్రభుత్వం మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి సీనియర్ నాయకులు కరణం భీమిరెడ్డి, ఇఒఆర్డి సత్యబాబు, డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీసత్యసాయి గిరిప్రదక్షణ


గిరిప్రదక్షణలో పాల్గొన్న భక్తులు

**పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**
పుట్టపర్తిలో ప్రతి పౌర్ణమికి ఆనవాయితీగా నిర్వహిస్తున్న శ్రీసత్యసాయి గిరిప్రదక్షణ శుక్రవారం వైభవంగా జరిగింది. ప్రశాంతి నిలయం ముఖద్వారం వద్ద శోభయమానంగా అలంకరించిన సత్యసాయి రథానికి ప్రత్యేక పూజలు చేసి ఈ గిరి ప్రదక్షిణను ప్రారంభించారు. అనంతరం రథాన్ని లాగుతూ ఊరేగింపుగా విద్యాగిరి, గోకులం, గణేష్ సర్కిల్, పెట్రోల్బంక్, చింతతొపు, గోవిందపేట, పెద్దబజార్ మీదుగా 7 కి.మీ పాటు ఈ రథోత్సవం సాగంది. అనంతరం మహామంగళ హారతితో రథోత్సవం ముగిసింది. ఈ ఉత్సవంలో దేశ, విదేశ భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఉన్నత చదువులకు పది పరీక్షలు కీలకం


విద్యార్థులకు పఠనాసామాగ్రి అందిస్తున్న దాతలు

**పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**
రానున్న పది పరీక్షల దృష్ట్యా పుట్టపర్తి ఆర్.వి.జానకీ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 85 మంది విద్యార్థులకు ఖిద్మత్ ఎ ఖల్క్ చారిట్రబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు షామీర్ ఆధ్వర్యంలో దాత రవికుమార్ సహకారంతో అవసరమైన పుస్తకాలు ,పెన్నులు, విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులలో మంచి ప్రతిభ కనపరచడానికి పది పరీక్షలు తొడ్పడుతాయన్నారు. కావున అందరూ మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యయురాలు ప్రభావతి, ఉపాధ్యయులు పుట్ట వెంకటేష్, హరిప్రసాద్, ట్రస్ సభ్యులు షాకీర్, సుబ్రహ్మణ్యం, శ్రీకాంత్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో దగాకోరు పరిపాలన

**- ప్రజా పోరులో బీజేపి నాయకులు**


బీజేపి ప్రజాపోరు దృశ్యం

**అమరాపురం,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:**
ఆంధ్రప్రదేశ్లో దగాకోరు పరిపాలన ముఖ్య మంత్రి జగన్మోహన్రెడ్డి సాగిస్తున్నట్లు మడకశిర బీజేపి కన్వీనర్ హనుమంతప్ప పేర్కొన్నారు.మండల కేంద్రంలో ప్రజా పోరు కార్యక్రమంలో భాగంగా బీజేపి నాయకులు పార్లమెంట్ కన్వీనర్ ఏవి రమణమూర్తి,జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం,మండల అధ్యక్షులు మంజునాథ్,జిల్లా కార్యవర్గ సభ్యులు వేణుగోపాల్,గుడిబండ మండల కన్వీనర్పలారం ఉమేష్,ఎస్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు ఆనంద్ నాయక్,తాలుకా విస్తరక్ అశోక్రెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమరాపురం బస్టాండ్ నందు మండల కన్వీనర్ మంజునాథ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తాలుకా కన్వీనర్ హనుమంతప్ప మాట్లాడుతూ దేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి అనేక సంక్షేమ పథకాలను నిరుపేదల కొసం ప్రవేశ పెట్టినట్లు ఆయన పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు ముఖ్య మంత్రి జగన్మోహన్రెడ్డి పేర్లు మార్చి తానే ఇస్తున్నట్లు పేర్కొంటున్నట్లు ఆయన పేర్కొనాకనరు.రాష్ట్రంలో ఇసుక మట్టిన,మన్ను ముట్టిన మరియు ప్రజల పట్ల ఉద్యమాలు చేసిన పోలీసులు కేసులతో వేధించే పరిస్థితి రాష్ట్రంలో నులకొన్నట్లు ఆయన ఆరోపించారు.ఈ దుష్ట పరిపాలనను అంతమందించాలంటే రాబోయే ఎన్నికల్లో నరేంద్ర మోడి నాయకత్వంలోని బీజేపి పార్టీని బలపర్చాలని వారు కోరారు. పలారం ఉమేష్ మాట్లాడుతూ దేశ చరిత్రలో అన్ని వర్గాలకు న్యాయం చేసినటువంటి ఏకైక ప్రధాని నరేంద్ర మోడి అన్నారు.కరోనా సమయంలో దేశాన్ని రక్షించిన బీజేపి ప్రభుత్వం నిరుపేదల కోసం ఉచితంగా మూడు సంవత్సరాలు బియ్యాన్ని అందజేసి అదుకున్న ఘనత నరేంద్ర మోడికే దక్కుతుందన్నారు.

### నేడు వాలంటీర్లకు వందనం కార్యక్రమం

**విడపనకల్లు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**
ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయం వాలంటర్లకు సేవా మిత్ర, సేవారత్న, సేవా వజ్ర అవార్డుల ప్రదానం కార యక్రమాన్ని స్థానిక మండల ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలో శనివారం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ కొండయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## తుమకూరు నుంచి నేనే పోటీ చేస్తా

**: మాజీ మంత్రి జయచంద్ర తనయుడి వెల్లడి**

**తుమకూరు,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త ప్రతినిధి:**
తుమకూరు లోక్సభ సీట్లో ఈసారి మాజీ మంత్రి టిబి.జయచంద్ర తనయుడిగా తాను పోటీ చేస్తానని సంజయ్ జయచంద్ర చెప్పారు.ఆయన శుక్రవారం తుమకూరులో విలేకరులతో మాట్లాడారు. ఎనిమిదినెలల కిందట బిజెపి తీర్థం పుచ్చుకున్న మాజీ ఎంపీ ముద్దనుమేగౌడ ఇపుడు లోక్సభ ఎన్నికలువచ్చాయని కాంగ్రెస్పార్టీలో చేరటం ఏమి న్యాయమని ప్రశ్నించారు.ఈయన పార్టీలో చేరటం వలన తన అభ్యంతరంఏదీ లేదని చెప్పారు.దాదాపు 50సంవత్సరాలుగా కాంగ్రెస్ ఫ్యామిలీగా మాజీ మంత్రి టిబి.జయచంద్రకు తుమకూరుజిల్లాలో మంచిపేరు ఉందని తాము ఒరిజినల్ కాంగ్రెస్ వాదులమని చెప్పారు.బిజెపి సీటు ఇవ్వదని గ్రహించిన ముద్దనుమేగౌడ ఇపుడు కాంగ్రెస్లోనికి ఫిరాయించారని తుమకూరులో వలసపార్టీ వారికి చోటు లేదని సంజయ్ అన్నారు. ఈరకంగాముద్దనుమేగౌడ కాంగ్రెస్ ఎంట్రీను తుమకూరు జిల్లా కాంగ్రెస్ నాయకత్వం వ్యతిరేకించింది.

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠినచర్యలు

**-తహశీల్దార్ వేణుగోపాల్**

**పుట్టపర్తిటౌన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**



తహశీల్దార్ వేణుగోపాల్

ప్రభుత్వ భూములను ఆక్రమించినా, వాటిలో అక్రమ నిర్మాణాలు చేపట్టినా, అమ్మినా, కొనుగోలు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని పుట్టపర్తి తహశీల్దార్ వేణుగోపాల్ తెలిపారు. శ్రీతస్యసాయి జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ ఆదేశాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతంపై చర్యలు చేపట్టడం జరుగుతున్నట్లు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కప్పలబండ పొలంలోని శ్రీసత్యసాయి ఆసుపత్రి సమీపంలో ఆక్రమిత ప్రభుత్వ భూములలో చేటప్టిన అక్రమ నిర్మాణాలను రెవెన్యూ సిబ్బందితో వెళ్ళి ఇటీవల పరిశీలించి, జెసి కార్యాలయం ప్రక్కన ఉన్న సర్వే నెంబర్ 275లో విస్తీర్ణం 7.89 ఎకరాలు, 308లో విస ఈతర్ణం 13,53 ఎకరాలు (వివిధ సర్వే నెంబర్లలో) కొంత మంది క్రయ విక్రయాలుచేస్తూ అక్రమ నిర్మాణాలను చేపట్టడం వలన వాటిని అడ్డుకున్నామన్నారు. కొంత మంది తప్పుడు ధ్రువ పత్రాలు సృష్టించి అమాయక ప్రజలను మోసం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వాటన్నింటిని విచారించి అసలైన అర్హులకు న్యాయం చేయాలనే దృక్పథంతో ఆ సర్వే నెంబర్లో ఉన్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అనంతరం అర్హులైన లబ్ధిదారులకు అందజేయనున్నట్లు తెలిపారు. అంతవరకు వీటిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని హెచ్చరికలు జారీ చేసినట్లు తెలియజేశారు. కొనుగోలు చేసిన వారు ఎలా కొనుగోలు చేశారో పరిశీలిస్తామని, ప్రభుత్వ భూమిని అమ్మిన వారిపై, కొన్న వారిపై చర్యలు ఉంటాయని, ప్రభుత్వ భూమిని చట్టపరంగా రిజిస్ట్రేషన్ చేసినా వారిపై చర్యలు ఉంటాయన్నారు. కానీ ఇక్కడ అలాంటిది జరగలేదని, వారు పేపర్ల మూలంగా రాసుకున్నారని, అవి చట్టపరిధిలోకిరావన్నారు. రిజిస్టర్ ట్రాన్సక్షన్ ఉంటే వారిపై చర్యలు ఉంటాయని, చట్టబద్ధంగాలేని కారణంగా అవి ప్రభుత్వం దృష్టికి రాలేదని, ఇకపై ఎవరైనా అలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆ రెండు సర్వే నెంబర్లలో మొత్తం భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని త్వరలో హద్దురాళ్ళు ఏర్పాటు చేసి అందులో ఎవ్వరినీ ప్రవేశించకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

## టిడ్కో ఇళ్ల ముందు తెలుగుయువత సెల్ఫీ ఛాలెంజ్


సెల్ఫీ ఛాలెంజ్చేస్తున్న తెలుగుయువత నాయకులు

**పుట్టపర్తిటౌన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**
పుట్టపర్తిమున్సిపాలిటీ పరిధిలోని కర్ణాటక నాగేపల్లి వద్ద గత తెదేపా ప్రభుత్వ హయాంలో నిర్మించిన టిడ్కో గృహాల ముందు తెలుగుయుత నాయకులు సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. వైసిపి ప్రశభుత్వానికి సవాల్ విసురుతూ శుక్రవారం రాష్ట్ర తెదేపా పార్టీ, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ కన్వీనర్రామాంజినేయులు ఆధ్వర్యంటో టిడ్కో గృహాలను సందర్శించి సెల్ఫీదిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెదేపా హయాంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన టిడ్కో గృహాలు 90 శాతం పూర్తయినా వైసిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే వాటిని అర్థాంతరంగా నిలిపివేసి లబ్ధిదారులను మోసగించిందని మండిపడ్డారు. దాదాపు 1200 కుటుంబాలకు నిర్మాణంలో ఉన్న గృహాలను పూర్తిచేసి ఇస్తే తెదేపాకు ఎక్కడ పేరు వస్తుందోనన్న స్వార్థంతో వాటి నిర్మాణాలు ఆపివేసిందని, నేడు అవి శిథిలావస్థకు చేరుకుంటున్నాయన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపివేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత నాయకులు అంబులెన్స్ రమేష్, బళ్ళారి సుధాకర్, మనోహర్, మురళీ చౌదరి, బొల్లి సుధీర్, చిట్టిబాబు, ముత్యాల మధుసూధన్, మాజీ కౌన్సిలర్ రాజప్ప, శ్రీరాములు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్రా యాత్రకు వెళ్తున్న వారికి సన్మానం...


యాత్రకు వెళ్తున్న వారిని సన్మానిస్తున్న దృశ్యం..

**రాయదుర్గం రూరల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**
రాయదుర్గం పట్టణంలో ఈ నెల 25వ తేదీన ఉమ్రా యాత్రకు వెళుతున్న క్వాలిటి ఫుట్వేర్ రఫీక్ మరియు వారి తల్లిదం డ్రులకు రాయదుర్గం హెల్పింగ్ హ్యాండ్ గ్రూప్స్ తరుపున శుక్రవారం సన్మానం నిర్వహించారు. అనంతరం వారి యాత్రలో ఎటువంటి ఆటంకాలు రాకుండా వారి ప్రయాణం సాఫిగా సాగాలని ప్రత్యేక దువా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ సైఫుల్లా, ఎంఐఎం పట్టణ అధ్యక్షుడఉ బ్రెడ్ శర్మస్, ఇనాయత్,అబుబక్కర్, అమాన్, మొహమ్మద్, మజీద్ మన్సూర్, ఫైరోజ్, కరీం పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

**లేపాక్షి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**
మండలంలోని గొంగటిపల్లి సమీపంలోని ప్రధాన రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలైనట్లు పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా వున్నాయి. గాడ్రాళ్లపల్లి వైపు వాటర్ ట్యాంకర్ వెళుతోంది. ఆ సమయంలో సోమిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నాగరాజు అనే వ్యక్తి ప్రధాన రహదారిపైకి మోటర్సైకిల్ రావడంతో ఎదురుగా వస్తున్న వాటర్ టా ్యంకర్ ఢీ కింది. ఈ ప్రమాదంలో నాగరాజు రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. విషయాన్ని 108 వాహనానికి సమాచారం అందచేయడంతో వారు హుటావుటిన అక్కడికి చేరుకుని బాధితున్ని హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

06ATP27_06ATP27.qxd 23-02-2024 PM 10:38 Page 1



## అంబేద్కర్ బాలికల గురుకులంలో ప్రత్యేక వైద్య శిబిరం

**- ఎంపీ నిధులు రూ.5 లక్షలతో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు**

ఉరవకొండ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



అంబేద్కర్ బాలికల గురుకులంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం


పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలోగల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం ప్రత్యేక వైద్య శిబిరం జరిగింది. గురుకులంలో చదువుకొంటున్న విద్యార్థినులు కొందరు అనారోగ్యంతో బాధపడుతుండటం, మార్చి 18 నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగనుండటంతో విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో మలేరియా సబ్ యూనిట్ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో స్టాఫ్ నర్సు బ్యాల ఉదయకుమారి, 5వ సచివాలయం ఏఎన్ఎం లక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీ సులోచన బృందం ఉదయం నుండి సాయంత్రం వరకు గురుకులంలోని 542 మంది విద్యార్థినులకు హెచ్‌బీ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి హెచ్‌బీ తక్కువ ఉన్న విద్యార్థినులకు ఒక నెలకు సరిపడా మందులను ఉచితంగా అందించి ఆరోగ్య సూత్రాలను బోధించారు. ఈ క్రమంలోనే అంతపురం పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్య గురుకులంలో తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటుకు మంజూరు చేసిన 5 లక్షల నిధులతో గురుకులంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించడానికి వినియోగించేలా ఎస్సీ కార్పొరేషన్ ఈఈ శివకుమార్ ఉత్తర్వులు వెలువరించారని భక్తుల కోదండరామిరెడ్డి తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్, వార్డు సభ్యుడు వశికేరి మల్లికార్జున పర్యవేక్షణలో గురుకులం ఆవరణంలో మురుగు నిల్వవున్న చోట పంచాయతీ మేస్త్రీ సురేష్ పారిశుద్ధ్య కార్మికులతో దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వేయించారు. ఈ కార్యక్రమంలో గురుకులం ప్రిన్సిపాల్ సునీత, తల్లిదండ్రుల కమిటీ ఛైర్మెన్ రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సూర్యనారాయణస్వామి ఆలయ హుండీ లెక్కింపు

**- ఆలయ కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య**

ఉరవకొండ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని బూదగవి గ్రామంలో వెలసిన సూర్యనారాయణ స్వామి ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని 23వ తేదీకు శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు సమూహ ఆలయాల కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవాదాయశాఖ, పోలీసు, రెవిన్యూ అధికారులు, గ్రామస్థుల సమక్షంలో హుండీలను తెరిచి లెక్కించడం జరుగుతుందన్నారు. గ్రామ ప్రజలు, భక్తులు హుండీ లెక్కింపులో పాల్గొనాలని ఆయన కోరారు.

## వైసీపీకు రాజీనామా చేసిన ప్రచార కార్యదర్శి ముద్దలాపురం రాజు

**- వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు వెల్లడి**

ఉరవకొండ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకు రాజీనామా చేస్తున్నట్లు పట్టణానికి చెందిన ఆ పార్టీ ప్రచార కార్యదర్శి ముద్దలాపురం రాజు తెలిపారు. శుక్రవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. తాను గత 2014 సంవత్సరం నుండి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో నిబద్ధత కల్గిన కార్యకర్తగా అంకితభావంతో పనిచేస్తూ వస్తున్నానన్నారు. అయితే తన వ్యక్తిగత కారణాలతో పార్టీకు రాజీనామా చేయాల్సి వస్తోందని ఆ ప్రకటనలో వివరించారు.

## వ్యవసాయానికి అప్రకటిత విద్యుత్ కోతలు ఎత్తివేయాలి

**- సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్**

ఉరవకొండ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త


సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్

వ్యవసాయానికి అప్రకటిత విద్యుత్ కోతలు ఎత్తివేసి రైతులు పడుతున్న ఇబ్బందులను దూరం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్ డిమాండ్ చేశారు. 9 గంటలపాటు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు 7 గంటలపాటు విద్యుత్ ఇస్తోందని సరఫరా చేసే విద్యుత్‌ను కూడా ఇష్టారాజ్యంగా కోతలు విధిస్తుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడటమే కాకుండా ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయాయని చెప్పినా విద్యుత్‌శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని దీంతో పంటలకు నీరందక అవి ఎండిపోవాల్సి వస్తోందన్నారు. మోపిడి గ్రామానికి చెందిన నెట్టం మల్లికార్జున అనే రైతు తోటలోని ట్రాన్స్‌ఫార్మర్ 4 రోజుల క్రితం కాలిపోగా దాన్ని మార్చాలని అధికారులను కోరినా స్పందన లేకపోవడంతో రైతే స్వయంగా ఉరవకొండ సబ్ స్టేషన్ నుండి ట్రాన్స్‌ఫార్మర్‌ను గ్రామానికి తరలించే సమయంలో ఆయన వెళుతున్న ద్విచక్రవాహనాన్ని మరొక ద్విచక్రవాహనం ఢీకొనడంతో గాయపడటం జరిగిందన్నారు. ఈ ఘటన సబ్ స్టేషన్ ఎదుటే జరిగినా విద్యుత్‌శాఖ అధికారులు స్పందించలేదన్నారు. అధికారులు స్పందించి అ ప్రకటిత విద్యుత్ కోతలు ఎత్తివేయని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## మా కాలనీలో సిస్టం వాటర్ ట్యాంకు ఏర్పాటు చేయండి

**- పంచాయతీ కార్యదర్శికు విన్నవించిన షిర్డి సాయిబాబా కాలనీ ప్రజలు**

ఉరవకొండ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త


పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్‌కు వినతిపత్రం అందిస్తున్న షిర్డి సాయిబాబా కాలనీవాసులు

తమ కాలనీలో సిస్టం వాటర్ ట్యాంకును ఏర్పాటు చేసి నీటి కష్టాలు దూరం చేయాలని పట్టణంలోని షిర్డి సాయిబాబా కాలనీకు చెందిన ప్రజలు కోరారు. శుక్రవారం కాలనీకు చెందిన ప్రజలు మాజీ వార్డు సభ్యుడు సుద్దల వెంకటేశ్వర్లు యాదవ్‌తో కలిసి మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం చేరుకొని ఈ విషయమై కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు మాట్లాడుతూ తాము షిర్డి సాయిబాబా నగర్ చివర్లో ఉంటున్నామని తామందరం కూలిపని చేసుకొని జీవించేవారమని తమకు సొంతంగా కుళాయిలు వేయించుకోవడానికి ఆర్థిక స్థోమత లేనివారమన్నారు. కాలనీ చివర్లో నీటి సమస్య అధికంగా ఉన్నందున గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సిస్టం వాటర్ ట్యాంకు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు.

## మడకశిర రూరల్ సిఐగా రాజకుమార్

**మడకశిర టౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** మడకశిర రూరల్ సిఐగా రాజ్‌కుమార్‌ను నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మడకశిర సిఐగా పనిచేస్తున్న సురేష్‌బాబును సత్యసాయి జిల్లా స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ చేశారు. దీంతో ఇక్కడకు అనంతపురం రేంజ్‌లో ఉన్న రాజ్‌కుమార్‌ను మడకశిర రూరల్‌కు నియమించడంతో ఆయన శనివారం బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిసింది.

## ధైర్యంగా ఉండండి కోలుకుంటారు

రామగిరి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త


టిడిపి నేతను కుటుంబ సభ్యులకు ధైర్యంచెబుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం పేరూరు పంచాయితీ పరిధిలో దుబ్బార్లపల్లి గ్రామానికి చెందిన లక్ష్మి నారాయణరెడ్డి (అప్పిరెడ్డి) ఇటీవల ఓపెన్‌హార్ట్ సర్జరీ చేయించుకొని విశ్రాంతి తీసుకుంటుండగా మండల తేదేపా నాయకురలతో కలిసి మాజీ మంత్రి పరిటాల సునీత వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం..

**- బాబుషూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ**

మడకశిర టౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త


బాబు సూపర్ సిక్స్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని బాలాజీ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు నాయకులతో కలిసి బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీబాబు సూపర్ సిక్స్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో సంక్షేమం రెండింటిలో ముందుకు వెళ్లాలంటే, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మిని మ్యానిఫెస్టో ద్వారా సూపర్ 6 పథకాలను ప్రకటించడం జరిగిందని రాష్ట్ర అభివృద్ధి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో సాధ్యమని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కుటుంబాలు అభివృద్ధి పథంలో ముందడుగు వెయ్యటానికి ఆ పథకాలను ప్రతీకుటుంబం తెలియజేయడం, జరుగుతున్నదని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, ఏడాదికి నాలుగు గ్యాస్ సిలెండర్లు ఉచితం, అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి 20వేల రూపాయల ఆర్థిక సాయం, యువగళం నిధి ద్వారా నెలకు 3వేలు ఆర్థిక సాయం, బిసిలకు రక్షణ చట్టం, ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు, ఐదేళ్లలో పేదల ఆదాయం రెట్టింపు పేదలను సంపన్నులు చేయటమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని ఆయన అన్నారు. చంద్రబాబునాయుడుతోనే మన రాష్ట్రంలో ్రఅభివృద్ధి, సంక్షేమం రెండూ అమలు అవుతాయని ఆయన తెలిపారు. కాబట్టి మనం అందరం కలిసి, రాబోయే 150 రోజులు పార్టీ కోసంస కష్టపడి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ఈ విషయాలను ప్రజలకు చేరవేసేందుకే కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల కన్వీనర్లు లక్ష్మీనారాయణ, మనోహర్, జిల్లా అధ్యక్షులు ఎస్సీ సెల్ మంజునాథ్,జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, జిల్లా నాయీబ్రాహ్మణ అధ్యక్షులు రామాంజినేయులు, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు, డాక్టర్ కృష్ణమూర్తి, సోషల్ మీడియా కన్వీనర్ బేగార్లపల్లి రవి, రవీంద్రనాథ్, హర్షరెడ్డి, కంబాలపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐకి సన్మానం

అగళి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త


సన్మానం చేస్తున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

అగళి పోలీస్‌స్టేషన్‌లో నూతన ఎస్ఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ వీరేష్‌ను వైఎస్ఆర్‌సిపి సచివాలయ కన్వీనర్ మహేంద్ర, సర్పంచు రంగయ్య, నటరాజ్, వైఎస్ఆర్‌సిపి నాయకులు పూలమాలలతో, శాలువాలతో సన్మానించారు. అగళి మండాలనికి వచ్చినందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ వీరేష్ మాట్లాడుతూ.. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి శాతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అసాంఘీక కార్యకలాపాలను అరికటడతానని తెలిపారు.

## ఇంటింటికీ కాంగ్రెస్ కార్యక్రమం విజయవంతం

**- మాజీ ఎమ్మెల్యే సుధాకర్**

అగళి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త


ఇంటింటికీ కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికీ కాంగ్రెస్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని మాజీ ఎమ్మెల్యే సుధాకర్ అన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ గెలిస్తే చేసే అభివృద్ధి సంక్షేమాలతోపాటు గతంలో చేసిన అభివృద్ధిని కరపత్రాల రూపంలో ఇంటింటికీ వివరించడం జరిగిందన్నారు. 344 గ్రామాల్లో ప్రజల ఆశీస్సులను కోరుతూ ముందడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో సందర్శించినపుడు రైతులు, కూలీలు, మహిళలు, నిరుద్యోగ యువతీ, యువకులు, వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారి నుంచి నేరుగా తెలుసుకుని ఆవేదన చెందినట్లు తెలిపారు. పై వారి ఆదాయ మార్గాలను అందుబాటులోకి తెచ్చి అభివృద్ధి చెందడానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించాలన్నారు. మడకశిర నియోజకవర్గంలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు అర్థాంతరంగా ఆగినా హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేయడం, శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం ద్వారా మంచి నీటిని అందించడం, రైల్వే లైన్లు పూర్తి చేయించడం, లాంటి పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాజ్‌కుమార్, కన్వీనర్ లోకేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, వన్నేశప్ప, నరసప్ప, చిక్కప్పయ్య, రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు హాజరయ్యారు

## ఈఓగా బాధ్యతలు స్వీకరించిన ఎంహెచ్ నరసింహామూర్తి

**అమరావురం,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** మండల పరిధిలో పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హేంజేరు సిద్దేశ్వర స్వామి దేవాలయ ఈఓగా ఎంహెచ్ నరసింహామూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఈఓగా నియామకంలో అధికారులు జాప్యమనే వార్త కథనానికి అధికారులు స్పదించారుఈ సందర్భంగా నూతన ఈఓగా బాధ్యతలు స్వీకరించిన నరసింహామూర్తి మాట్లాడుతూ సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా స్థానిక ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్ సమక్షంలో అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు అయన పేర్కొన్నారు.


ఈఓ నరసింహామూర్తి

## మన భవిష్యత్తు బాగుండాలంటే చంద్రన్నను సీఎంగా చేసుకుందాం

రామగిరి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త


తిమ్మాపురంలో బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీలో టిడిపి నాయకులు

చంద్రబాబు నాయుడును సీఎంను చేసుకుంటేనే మన భవిష్యత్తు బాగుంటుందని టిడిపి సీనియర్ నాయకుడు ఎల్.నారాయణ చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో తిమ్మాపురం గ్రామంలోని బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ సూపర్‌సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను వివరించారు. ఈ సందర్భంగా ఎల్.నారాయణ చౌదరి మాట్లాడుతూ.. గ్రామాలలో అందరు కలిసి కట్టుగా వచ్చి తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలన్నారు. చంద్రన్న ప్రవేశ పెట్టిన ఆరు పథకాలు మహిళలకు ఎంతో లబ్ది చేకూర్చుతాయన్నారు. వైసీపీ హయాంలో ఆర్భాటాలు, ప్రచారాలు తప్పా ప్రజలకు చేసింది శూన్యమన్నారు. అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. రాప్తాడులో పరిటాల సునీత గెలుపు అభివృద్ధికి మలుపు అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి బిసిసెల్ జిల్లా అధ్యక్షుడు కుంటిమద్దిరంగయ్య, రామ్మూర్తినాయుడు, మండల ప్రధాన కార్యదర్శి మారుతిప్రసాద్,, చలపతి, కిష్టప్ప, వెంకటేష్, ఓబుళపతి, ఆదిశేషు, ఎంపిటిసి శ్రీనివాసులు, ఆదినారాయణ, ఎస్సీ సెల్ వెంకటరాముడు, బలరాముడు పాల్గొన్నారు.

## తెలుగు యువత ప్రధాన కార్యదర్శిగా మారుతి

గుడిబండ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త


తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మారుతి

మండల కేంద్రానికి చెందిన మారుతి తెలుగుదేశం పార్టీ మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శిగా నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాకు ఈ పదవి రావడానికి కారణమైన మడకశిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, జిల్లా లింగాయత్ అధ్యక్షులు దుర్గేష్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. అలాగే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## అంబేద్కర్ స్మృతి వనాన్ని సందర్శించిన అమరాపురం సర్పంచ్

అమరాపురం,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:


సన్మానం చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణం వద్ద ఏర్పాటు చేస్తున్న అంబేద్కర్ స్మృతి వనాన్ని అమరాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ ఎం.వాగేష్ సందర్శించారు. ఈ సందర్భంగా స్మృతి వనాన్ని నిర్మాణం చేస్తున్న సభ్యులు నారాయణ,కెంచప్ప,పేలుబండ ప్రసాద్,చేన్నప్ప, నరసింహామూర్తి, సురేష్,సిద్దేష్ తదితరులు ఈ సందర్భంగా సర్పంచ్‌ను శాలువాతో సన్మానం చేశారు.స్మృతి వనం నిర్మాణానికి గ్రామ పంచాయతీ తరుపున తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని సర్పంచ్ పేర్కొన్నారు. జిల్లాలోనే అమరాపురంలోని అంబేద్కర్ స్మృతి వనం ఆదర్శంగా ఉండడానికి ప్రత్యేక లైబ్రరీ మరియు పచ్చని చెట్లతో ఆహ్లాదకరంగా ఉండే విధంగా తీర్చిదిద్దడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని సభ్యులకు తెలియజేశారు.

## హృదయ రోగంతో బాధపడుతున్న హెడ్ కానిస్టేబుల్ కుమార్తె

**- అపన్న హస్తం కోసం ఎదురుచూపులు**

అమరాపురం,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:


అసుపత్రిలో ఉన్న అమ్మాయి

తన కుమార్తె అనారోగ్యంతో ఆపరేషన్ కోసం అసుపత్రిలో బెడ్‌పై ఉంటే ఆ తల్లిదండ్రులు శోకసముద్రంలో మునిగిపోయిన ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే అమరాపురం పోలీస్ స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మధుసూదన్ దంపతులకు ఉన్న ఒక్కగానొక్క కూతురును డాక్టర్ చేయాలనే సంకల్పంతో చదివించాలని కళలుకన్నారు.తన కూతురు బాగా చదివి సమాజానికి తోడ్పడే విధంగా వైద్యురాలిగా సేవ చేసేందుకు కృషి చేయాలని తపనపడ్డారు.అయితే విధి లీలా నాటకంతో అమ్మాయికి గుండె వద్ద ఉన్న హోల్స్ బ్లాక్ అయినట్లు వైద్యాధికారులు తెలియజేయడంతో హైదరాబాద్‌లోని కిమ్స్ అసుపత్రికి ఆపరేషన్ నిమిత్తం తీసుకెల్లి అడ్మిట్ చేశారు.అయితే ఈ అపరేషన్ చేయడానికి హైదరాబాద్ నందు ఏ అసుపత్రిలో కూడా సరియైన సౌకర్యలతో పాటు ఎక్విప్మెంట్స్ లేవని వైద్యులు తెలియజేయడంతో పాటు తక్షణం బెంగళూరులోని నారాయణహృదయాలయానికి వెళ్లాలని సలహా ఇచ్చారు.బెంగళూరులో నారాయణహృదయాలయం నందు ఈ అపరేషన్ చేయడానికి దాదాపు 20 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు పేర్కొనడంతో హెడ్ కానిస్టేబుల్ దంపతులు తీవ్ర అవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ ఉద్యోగంలో పని చేస్తూ తన కుటుంబాన్ని పోషించడమే కష్టతరంగా మారిన తరుణంలో తన కూతురికి లనారోగ్యంతో ఆపరేషన్‌కు 20 లక్షలు కావాలని డాక్టర్లు పేర్కొనడంతో దాతల అపన్న హస్తం కోసం ఎదురు చూసే పరిస్థితి నెలకోన్నది.సేవా నరతి కలిగిన పోలీసు అధికారులు కూడా దయాతహృదయంతో కష్టకాలంలో తన కూతిరి ప్రాణాన్ని రక్షించుకోవడానికి చేయూతనివ్వాలని హెడ్ కానిస్టేబుల్ మధుసూదన్ కోరుతున్నారు.దాతలు కాని స్వచ్ఛంద సేవా సంస్థలు గాని ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న అమ్మాయి ప్రాణాన్ని రక్షించి ఆ తల్లిదండ్రుల కడుపుకోతను తీర్చాల్సిందిగా కోరుచున్నారు.

## 26న షర్మిల సభను విజయవంతం చేయండి

అగళి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ సుధాకర్

ఈ నెల 26వ తేదిన అనంతపురంలో జరిగే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరయ్యే సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే సుధాకర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్ తెలిపారు. ఇందుకోసం ప్రత్యేకంగా యూత్ కాంగ్రెస్ లీడర్ ఇంత వద్ద ప్రత్యేకంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ.. రఘువీరారెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమం కావాలంటే మరొక్కసారి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రాజ్‌కుమార్, కన్వీనర్ లోకేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, వన్నేశప్ప, నరసప్ప, చిక్కప్పయ్య, రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు హాజరయ్యారు.

## ఘనంగా ముగిసిన జకినీమాత ఉత్సవాలు

**-హాజరైన ఎమ్మెల్యే వైవిఆర్, మాజీ ఎమ్మెల్యేలు**

గుత్తి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త


అమ్మవారిని ఎమ్మెల్యే వైవిఆర్ దర్శించుకుంటున్న దృశ్యం


మాజీ ఎమ్మెల్యేలను సత్కరిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని కటికెల ఆరాధ్యదైవం సునామ జకినీమాత 21 వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వామి దేవస్థానం నుండి మాత ఆలయం వరకు పూర్ణకుంభాలతో మహిళలు, అదేవిధంగా ప్రత్యేక అలంకరించిన వాహనంపై అమ్మవారి చిత్రపటాన్ని వుంచి ఊరేగింపు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, మున్సిపల్‌ఛైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైకాపా నేతలు అమ్మవారిని దర్శించుకుని పూజలు గావించారు. అదేవిధంగా గుంతకల్లు, అనంతపురం మాజీ ఎమ్మెల్యేలు జితేంద్రగౌడ్, ప్రభాకర్‌చౌదరిలు అమ్మవారిని దర్శించుకుని పూజలు గావించారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ సభ్యులు వారిని ఘనంగా సత్కరించారు. ఆలయం అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు వైకాపా, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**-బిజెపి పట్టణాధ్యక్షులు వడ్డే రమేష్**

గుంతకల్లు టౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త


ప్రజాపోరు కార్యక్రమంలో మాట్లాడుతున్న వడ్డే రమేష్

రాష్ట్రాభివృద్ధి బిజెపితోనే సాధ్యమని బిజెపి పట్టణాధ్యక్షులు వడ్డే రమేష్ అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద ప్రజాపోరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టిడిపి, ప్రస్తుత వైసిపి పార్టీలో రాష్ట్రానికి చేసింది ఏమిలేదన్నారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 9 ఏళ్ల కాలంలో దేశ ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరిగిందన్నారు. రహదారులు, విద య, వైద యం, గ్రామ పంచాయతీల అభివృద్ధికి బిజెపి పాటుపడిందన్నారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలో వస్తుందని ఆయన ఆశాభావం వ్యక ్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఒబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు జిఎం మహేష్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మ, ఎస్‌సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌కుమార్, నాయకులు రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక నైపుణ్యతను పెంపొందించుకోవాలి

గుత్తి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త


విద్యార్థులకు సర్టిఫికెట్లు అందచేస్తున్న దృశ్యం

నేటి ఆధునిక పరిజ్ఞానం మేరకు ప్రతి విద్యార్థి స్కిల్ డవలప్‌మెంట్‌తో పాటు సాంకేతిక నైపుణ్యతను పెంపొందించుకోవాలన్న ఆవశ్యకత ఎంతైనా వుందని వక్తలు పిలుపునిచ్చారు. గుతి ్త గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం పాలిటెక్నిక్ విద్యార్థులకు ఫుల్ స్టాఫ్ డవలప్‌మెంట్ అన్న అంశంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెబ్‌సైట్ తయారు చేయడానికి గల ప్రాముఖ్యతను వారు వివరించారు. ప్రోగ్రామింగ్, డిజైనింగ్‌పై శిక్షణ ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అనంతపురం పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జయచంద్రారెడ్డి అందచేస్తూ ఇలాంటి శిక్షణలు నిర్వహించడం అరుదన్నారు. ఈ కార యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వికె పద్మావతి, డైరెక్టర్ వాణి, ప్రిన్సిపాల్ సురయ, ఎఙ ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు రాజకీయ సమన్యాయం జరగాలి

గుత్తి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త


ఎంఆర్‌పిఎస్ నాయకులు మాట్లాడుతున్న దృశ్యం

జనాభా దామాష మేరకు మాదిగలకు రాజకీయ సమన్యాయం జరగాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు అంజనప్రసాద్ డిమాండ్ చేశారు. స్థానిక ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో జరిగిన కా ర్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డప్పు కళాకారులకు పెన్షన్ మొత్తాన్ని 5 వేలకు పెంచాలన్నారు. తమ డిమాండ్ల పరిష్కారం కోసం వచ్చే నెల 10న రాష్ట్ర అధ్యక్షులు సువర్ణరాజు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సదస్సు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అడవి రాముడు, రామదాసు, కాశీం, శివరాం, శివ, రామాంజి, హేమంత్, పాల్గొన్నారు.

## పేలిన గ్యాస్ సిలిండర్ కూలిన ఇంటిపైకప్పు

విడపనకల్లు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త


కాలిపోయిన సామాగ్రి

మండలంలోని హావళిగి గ్రామంలోని ఓ హోటల్‌లో గురువారం సిలిండర్ పేలి ఘటనలో ఇళ్లు నేలమట్టమైంది. ఈ ఘటనలో ఒకరికి గాయాలయ్యాయి. వివరాలు ఇలా వున్నాయి. హావళిగి గ్రామంలోని అంబిక గ్యాస్ సిలిండర్ ఆన్ చేసి స్టౌ వెలిగిసు ్తండగా సిలిండర్ పేలి పెద్దశబ్దం వచ్చింది. ఇంటి పైకప్పు మొత్తం కూలింది. వెంటనే మంటలు వా ్యపించాయి. ఆ మంటల్లో ఇంటిలో వున్న వస్తువులన్నీ కాలిబూడిదయ్యాయి. ఈ ఘటనలో బాధితురాలికి చేయి కాలి గాయాలయ్యాయి. దీంతో స్థానికులు గమనించి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి గ్యాస్ పేలడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పేలిన గ్యాస్ సిలిండర్‌ను పరిశీలించారు. ఈ ఘటనలో దాదాపు లక్ష రూపాయల వరకు ఆస్తినష్టం సంభవించిందని బాధితుడు తెలిపాడు. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

# ప్రతి వాలంటీర్ నా కుటుంబ సభ్యులే

## - వాలంటీర్‌ల వందనం కార్యక్రమంలో బిఎస్ మక్బుల్ అహ్మద్



గ్రామ వాలంటీర్‌లను సన్మానిస్తున్న మక్బుల్ అహ్మద్



పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మకు ఘనస్వాగతం పలికిన టెంపుల్ చైర్మెన్ భాస్కర్‌రెడ్డి

నల్లచెరువు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:
రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పేదలకు అందిస్తున్న వాలంటీర్‌లను నా కుటుంబ సభ్యులుగా భావిస్తానని కదిరి నియోజకవర్గ వైసిపి బిఎస్ మక్బుల్ అహ్మద్ పేర్కొన్నారు. శుక్రవారం నల్లచెరువు మండల కేంద్రంలోని స్థానిక గీతామందిరం నందు మండల కన్వీనర్ బట్టి హైదర్‌వలి ఏర్పాటుచేసిన వాలంటీర్‌ల వందనం కార్యక్రమానికి హిందూపురం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మ, రాష్ట్ర సీఈసి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, మాజీ రాష్ట్ర కార్యదర్శి వజ్ర భాస్కర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని పథకాలు అందించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపె ట్టిన వాలంటీర్ వ్యవస్థ ప్రభుత్వానికి ప్రజలకు, వారధిలలా పనిచేస్తూ కేవలం గౌరవ వేతనం తీసుకొని ప్రభుత్వ పథకాలను పేదలకు అందించే వాలంటీ ర్‌లకు అభినందనలు తెలిపారు. అదేవిధంగా దేశచరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో పాలన సాగిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మానసపుత్రిక లాంటి వాలంటీర్ వ్యవస్థద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంతో మీ పాత్ర ఎనలేనిదన్నారు. కరోనా సమయంలో మీరు చేసిన సేవలతో పాటు ధైర్యసాహసాలకు దేశంలోని గుర్తింపు పొందార న్నారు. కేవలం మీ వల్లనే ప్రభుత్వ పథకాలు పేదలకు అందుతున్నాయి అనడంలో ఎలాంటి సందేహం లేదని తెలిపారు. ఇలా ప్రతి విషయంలో ప్రభుత్వానికి సహకారం అందించే మిమ్మల్ని సత్కరి ంచడం మాకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు. మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రి అయితేనే సంక్షేమ పథకాలు పేదలకు అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాణె మ్మ, ఎంఈ ఓ తిరు పాల్ నాయక్, గ్రామ సచివాలయం సిబ్బంది, జెడ్పి టిసి అనిత విశ్వనాథ్‌రెడ్డి, పాల ఏకరి డైరెక్టర్ దశరథరా మయ్యనాయుడు, కదిరి టెంపుల్ చైర్మెన్ గోపాలకృష్ణ, పాలపాటి దిన్నె ఆంజనేయస్వామి టెంపుల్ చైర్మెన్ భాస్కర్ రెడ్డి, సర్పంచ్‌లు పంఛ రత్నమ్మ, గంగాదేవి, యుసూప్, రమణారెడ్డి, ఎంపిటిసిలు భాస్కర్‌రెడ్డి, రామాంజి, నరసిం హారెడ్డి, సీనియర్ నాయకులు కల్లికల్లి శ్రీనివాసులు, శ్రీధర్‌రెడ్డి, బావఖాన్, లోటరీ మౌలా, నజీర్, రామ్‌కిషోర్‌రెడ్డి, వాల్మీకి అంజి,అభిమానులు పాల్గొన్నారు.

# యాడికిలో 4వవిడత వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమం



ఆసరా చెక్కు అందచేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి



. సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం



కార్యక్రమానికి హాజరైన డ్వాక్రా మహిళలు

యాడికి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని సంతమార్కెట్ నూతన కమ్యూనిటీ ప్రత్యేక భవనంలో శుక్రవారం 4వ విడత వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమాన్ని ఎంపిపి ఉమాదేవి బొంబాయి రమేష్‌నాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు హాజరైన మహిళలకు వైఎస్ఆర్ ఆసరా చెక్కును అందచేశారు. కార్యక్రమానికి హాజరైన డ్వాక్రా మహిళలు 4వ విడత వైఎస్ ఆర్ ఆసరా అందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సిఎం వైఎస్ జగన్‌మో హ న్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆసరా పథకంలో భాగంగా మండలంలో 41 గ్రామ సంఘాలు వున్నట్లు 11.98 సంఘాలు 13,178 మంది సభ్యులు, నాలుగు విడతల్లో మొత్తం 29,67,49,668 రూపాయలు పొదుపు సంఘాల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఈ పథకం వల్ల డా ్వక్రా మహిళలకు చాలా లబ్ది చేకూరుతందని ఇలాంటి ప్రజా సంక్షేమ పథకాలు మనకు మళ్లీ రావాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకో వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సావిత్రి, ఇఓఆర్‌డి వెంకటేశ్వర్లు, ఏపిఎం చంద్రశేఖర్, ఇఓ ఎర్రిస్వామి, ఏపిఓ రమేష్, సర్పంచు పండు అనురాధ, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, మండల నాయకులు మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, బాల రమేష్‌బాబు, ఎంపిటిసిలు బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు, అవుకు నాగరాజు, గొడ్డు మర్రి రామమోహన్, తలారి నాగేష్, వార్డు సభ్యులు గజ్జి బాల పెద్దయ్య, మేకల రామచంద్ర, మండల ప్రధాన కార్యదర్శి కోట చౌదరి, ఎస్‌సి సెల్ కన్వీనర్ పండు శ్రీరాములు, సోషల్ మీడియా కన్వీనర్ పఠాన్ ఫరూక్, జెసిఎస్ ఇన్‌చార్జ్ శివప్రసాద్, జెసి నారాయణరెడ్డి, వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

# పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కందికుంట యశోధ దేవి



ప్రజలతో మాట్లాడుతున్న కందికుంట యశోధాదేవి

కదిరి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త
పట్టణంలోని 19వ వార్డు పరిధిలో శుక్రవారం టిడిపి ఎమ్మె ల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ సతీమణి కంది కుంట యశోధ దేవి, తెలుగు దేశం పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను మాట్లాడుతూ.. వచ్చే ఎన్ని కల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ఆరు గ్యారెంటీలను అమలు పరుస్తారన్నారు. మహిళలకు ఉచితంగా 3 గ్యాస్ సిలెండర్లు, ఫ్రీ బస్సు, ప్రతినెలా 1500 రూపాయలు అందజేస్తామన్నారు. అన్నదాత పథకం కింద రైతన్నలకు 20వేలు, బిసిల రక్షణ చట్టం అమల్లోకి తీసుకొస్తారన్నారు. వైకాపా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ దేవతలకు జలాభిషేకం



సత్యమ్మకు జలాభిషేకం చేస్తున్న గ్రామస్తులు

ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త : మండల కేంద్రంలో ఉన్న గ్రామ దేవతలకు శుక్రవారం రామాలయ నిర్మాణ కమిటీ సభ్యులు పిట్టా ప్రభాకరెడ్డి, నాగేశ్వరయ్యశెట్టిల ఆధ్వర్యంలో 101 బిందెలతో జలాభిషేకం నిర్వ హించారు. ఈ సందర్భంగా గ్రామ ంలోని సత్యమ్మ, పీర్ల చావిడి, శివా లయం, అభయాంజనేయస్వా మి ఆలయంలో పూజలు నిర్వహిం చా రు. అనంతరం గ్రామదేవతలకు 101 బిందెలతో నీరు పోసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... గ్రామంలోని ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని, ఈ ప్రాంతమ ంతామంచి వర్షాలు కురిసి పంటలతో సశ్య శామలంగా ఉండాలని అమ్మవా రికి మొక్కు కున్నామన్నారు. అదే విధంగా ఆలయ నిర్మాణం త్వరిగతిన పూర్తి అయ్యేందుకు ఉన్న అడ్డంకులు తొలగించాలని ఆదేవతలను వేడు కునా ్నమన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సాదీ నాగరాజు, నరసింహబాబు, నరసయ్య, అంజి, రమణ, నరేష్ బాబు, అరవింద్, సతీష్, అజయ్, గణేష్, వేంపల్లి శ్రీనివా సరెడ్డి, రాజా తదితరులు పాల్గొన్నారు.

# రాయలచెరువులో గడపగడపకు మన ప్రభుత్వం



క్షతగాత్రున్ని పరామర్శిస్తున్న హర్షవర్ధన్ రెడ్డి

యాడికి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త
మండలంలోని రాయలచెరువు గ్రామంలో శుక్రవారం యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల లబ్ది గురించి లబ్దిదారులను అడిగి తెలుసుకుంటూ నవరత్న పథకాల వల్ల నిరుపేదలకు కలుగుతున్న వివిధ లాభాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వివిధ పథకాల గురించి వివరిస్తూ వాటికి సంబంధించిన కరపత్రాలను ప్రతి ఒక్కరిటికి తెలియచేస్తూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే తాడిపత్రిలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని, ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఎస్‌సి కాలనీ కొత్తరూములు, అయ్యప్పస్వామి దేవాలయం కాలనీ తదితర కాలనీల్లో ఆయన పర్యటించారు. ఎస్‌సి కాలనీలో ప్రమాదానికి గురైన కుళ్లాయప్ప అనే క్షతగాత్రున్ని పరామర్శించి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం 5 వేల రూపాయల నగదు అందచేశారు. ఈ కార ్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, భోగాతి బ్రహ్మానందరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ శివప్ర సాద్, తలారి నాగేష్, రషీద్, సర్పంచులు పద్మనాభరెడ్డి, సంజీవరాయుడు, చందన వెంకట రామిరెడ్డి, ఉపేంద్రగౌడ్, రాముసుబ్బయ్య, రంగా, మధు, బ్రహ్మ, తదితరులు పాల్గొన్నారు.

# 44 మద్యం బాటిళ్లు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యంను చూపుతున్న పోలీసులు

యల్లనూరు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త
మండలంలోని తిమ్మంపల్లి గ్రామలో ఇద్దరు వ్యక్తులు అక్రమంగా మద్యం విక్రయిస్తున్న అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 44 మద ్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సిఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారు అన్న సమాచారం మేరకు సిబ్బంది కలిసి దాడులు నిర్వహించి ఇద్దరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి మ ద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ గిరిబాబు ఎఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ హెచ్‌కానిస్టేబుల్ వెంకటరాముడు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమాల్లో అన్నదానం



వృద్ధాశ్రమంలో దుస్తులు పంపిణీ చేస్తున్న చవ్వా గోపాల్‌రెడ్డి కుటుంబసభ్యులు

యాడికి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని కోనరోడ్డులో వున్న చవ్వా అశ్వత్థమ్మ వృద్ధాశ్రమంలో చవ్వా ఆదినారాయణరెడ్డి 2వ వర్ధంతి సందర్భంగా చవ్వా గోపాల్‌రెడ్డి కుటుంబసభ్యులు శుక్రవారం అన్న, వస్త్రదానం చేశారు. కమలపాడు రోడ్డులో వున్న అగాపే వృద్ధాశ్రమం, రాయలచెరువులోని లీలావతి వృద్ధాశ్రమంలో కూడా ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చవా ్వ ఆదినారాయణరెడ్డి సతీమణి అశ్వత్థమ్మ, కుమార్తెలు వద్దిరెడ్డి లక్ష్మీదేవి, వలిపిరెడ్డి నీలవేణి, విష్ణువర్ధన్‌రెడ్డి, మౌనిక, గండికోట లక్ష్మణ్, ఉప్పలపాడు మాజీ సర్పంచు రామకృష్ణ పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలకు రేషన్ సరఫరా చేయాలి



ఏఓకు వినతిపత్రం ఇస్తున్న ఆర్పీపి నాయకులు

ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త : మండలంలోని కొన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో బియ్యం లేక మధ్యాహ్న భోజనం నిర్వహణ జరగడం లేదని ఆర్పీపి డివిజన్ కార్యదర్శి మున్నా శుక్ర వారం మండల ప్రజా పరిషత్ పర్యవేక్షణ అధికారి పూల రెడ్డెప్పకు వినతి పత్రం అంద చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలలో గత కొన్ని రోజులు బియ్యంలేక మధ్యాహ్న భోజనం వండలేదన్నారు. ఎండ కారణంగా చిన్నారుల మధ్యాహ్నం ఇంటి వచ్చి భోం చేసి అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నాం న్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని కేంద్రాలకు బియ్యం సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# పి.కొత్తపల్లి నందు జగనన్న ఆరోగ్య శిభిరం ఏర్పాటు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ కల్పన

నల్లచెరువు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:
మండల పరిధిలోని పి.కొత్తపల్లి గ్రామ పంచాయతీలో జగనన్న సురక్ష హెల్త్ క్యాంప్ డాక్టర్ కల్పన ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కల్పన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష శిభిరానికి దాదాపు 373 మందికి చికిత్స చేశామని, 34 మందికి కంటి పరీక్షలు చేయడం జరిగిందని, ఆరోగ్య సమస్యలతో వచ్చిన గ్రామ ప్రజలకు చికిత్స చేసి వారికి మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష శిభిరానికి ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ లతాశ్రీ, డాక్టర్ అనురాధ, డాక్టర్ బాలాజీ నాయక్, రామచంద్రారెడ్డి, సుధాకర్, ఏఎన్ యంలు ఈశ్వరమ్మ, గాయత్రి, తస్లీమ్, మాధురి, హరిత, హెల్త్ అసిసె ్టంట్‌లు నారాయణ, శ్రీనివాసులు రెడ్డి, ల్యాబ్ టెక్నిషియన్ శంకర, ఫార్మసిస్ట్ చిన్నయ్యశెట్టి, సచివాలయ కార్యదర్శి నరేష్, డీఈఓ భార్గవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

పుట్లూరు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త
కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు బేషిజాలకు పోకుండా అమలు చేయాలని అఖిలభారత రైతు సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు జరపాలని కోరుతూ 21న ఛలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టిన రైతులపై పంజాబ్, హర్యానా సరిహద్దు ఖినౌరీ వద్ద పోలీసు యంత్రాంగం జరిపిన పాశవిక దాడుల్లో టీండ జిల్లా పంజాబ్ యువరైతు భాయిశుభకరణ్‌సింగ్ మృతి చెందాడన్నారు. ఈ సందర్భంగా ఆయనకు సంతాపాన్ని తెలియచేశారు. మృతి చెందిన శుభకరణ్‌సింగ్ కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం 50 లక్షల ఆర్థిక సాయం అందచేయాలని క్షతగాత్రులైన రైతుల కుటుంబాలకు 15 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందచేయాలని ఆయన కోరారు.

# సమస్యల పరిష్కారానికై ఛలో విజయవాడ ఉద్యమిస్తాం.. ఏపిటిఎఫ్ నాయకులు



ఏపిటిఎఫ్ నేతలు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త
ఏపిటిఎఫ్ అనంతపురం జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం స్తానిక ఉపాధ్యాయ భవన్‌లో శుక్రవారం జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటే ష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమ ంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపా ధ్యాయ, కార్మికుల సమస్యల్ని పరిష్కరించ డానికి చిత్తశుద్ధి, ఒక నిర్దిష్టమైన అజెండా లేకుండా ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కేవలం, ఉద్యోగ, ఉపా ధ్యాయ వర్గాలతో ఇప్పటికే రెండు సార్లు జరిపిన చర్చలను కాలయా పన -ఛాయ్, బిస్కెట్ (ట్రెంపాస్) సమావేశాలుగా నూ చర్చలుగానూ, ఆంధ్రప్ర దేశ్ టీచర్స్ ఫెడరేషన్-అనంతపురం జిల్లా శాఖ అభివృద్ధి పడుతోంది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎస్‌సి రాజుద్దీన్ గౌరవ సలహాదారు బి.వెంకటేషులు, ఉపాధ్యక్షులు దేశాయి నాగరాజు, డేనియల్ బొమ్మయ్య సతీష్ జిల్లా నాయకులు సర్దార్‌వలి చిద ంబరెడ్డి, వన్నప్ప శ్రీనివాసులు, ఈరప్ప, పుల్లయ్య, బాల రామ్మోహన్, సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

# నేడు రా..కదలిరా..!



మాజీ పల్లె రఘునాథరెడ్డి

అమడగూరు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త
మండలంలోని తిమిరికుం టపల్లి, సంగీతం పల్లి, పట్రవాం డ్లపల్లి గ్రామాల్లో శనివారం తెలు గుదేశం పార్టీ ఆధ్వర్యంలో రా..కదలిరా..! కార్యక్రమాన్ని నిర్వహించను న ్నట్లు మండల తేదేపా నాయ కులు పేర్కొన్నారు. ఈ కార్య క్ర మానికి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతా రన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కావునా ఈ కార్య క్రమంలో తేదేపా నాయకులు, మాజీ జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, ఎంపిపిలు, సర్పంచులు, వార్డు మెంబ ర్లు, బూత్ మెంబర్లు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మండల నాయకులు పిలుపునిచ్చారు.

# ఆరోగ్య సురక్ష తో పేదలకు మెరుగైన వైద్య సేవలు

## -డిప్యూటి డి,యమ్,హెచ్,ఓ సెల్వియా



ఏఓకు వినతిపత్రం ఇస్తున్న ఆర్పీపి నాయకులు

తలుపుల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్తః
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష మండల పరిదిలోని పులిగిండ్లపల్లి పంచాయితీలో నిర్వ హించారు.ఈ కార్యక్రమాన్ని డిప్యూటిడి,యమ్, హెచ్,ఓ సెల్వియా పరిశీలించారు. తలుప ుల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యురాలు అశ్రీత ఆద్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు రోగులను పరీక్షించి వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు.ఆరోగ్య శిబిరానికి వచ్చిన రోగులకు కేషీట్స్ ఇచ్చి బీ.పి, ఈ.సీ.జి రక్త పరీక్షలు చేసి రోగులకు అవస రమైన మందులిచ్చి,అవసరమైన రోగులకు ఆరోగ్యశ్రీ ద్వారా శస్త్ర చికిత్సలకు రెఫర్ చేసినట్లు తెలిపారు.మొఉత్తం ఈ క్యాంపు ద్వారా 412 మంది రోగులకు వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు.డిప్యూటి డి,యమ్, హెచ్,ఓ క్యాంపు నందు రోగులకు కావలసిన సదుపా యాలను,మందుల ను,చికిత్సా విదానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్ర మంలో కదిరి ఏరియా ఆసుపత్రి వైద్యులు గురులక్ష్మి,హర్షియా పాల్గొన్నారు.

# శ్రీరాజరాజేశ్వరిదేవికి కుంకుమార్చనలు



శ్రీరాజరాజేశ్వరిదేవిని అలంకరించిన దృశ్యం

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త
పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో వెలసిన శ్రీరాజ రాజేశ్వరిదేవి అమ్మవారు శుక్రవారం ప్రత్యేక పుష్పా లంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, తేజస్వామి, గంగాధర్‌శర్మలు అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చ నలు తదితర పూజా కార్య క్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీబు గ్గరామలింగేశ్వర స్వామి కి అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయ స్వామికి, నవగ్రహాలకు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.

# విద్యార్థి తలపై కొట్టిన టీచర్‌పై ఆర్టికల్ ఆఫ్ చార్జెస్ ప్రేమ్

## - హెచ్ఎంకు షోకాజ్ నోటీసు జారీ

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త
.డి హీరేహాల్ మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న టీచర్ విజయభారతి పదో తరగతి విద్యార్థి జగన్ తలపై ప్యాడ్‌తో గత శనివారం కొట్టడంతో మూడు కుట్లు పడ్డాయి. ఈ విషయం డిఈఓ దృష్టికి వెళ్లడంతో వెంటనే స్పందించి గుత్తి డిప్యూటీ డీఈఓ విచారణ చేయించారు. డిప్యూటీ డీఈఓ సోమవారం పాఠశాలకు వెళ్లి విచారణ చేసి నివేదికను డిఈఓకు అందజేయడం జరిగింది. విచారణ నివేదికను డిఇఓ క్షుణ్ణంగా పరిశీలించగా, విద్యార్థి తలపై టీచరు కొట్టినట్లు ఆమె స్వయంగా ఒప్పుకోవడంతో ఆ టీచర్‌పై ఆర్థికల్ ఆఫ్ చార్జస్ ప్రేమ్ చేశామని, ఆ పాఠశాల హెచ్ఎంకు షోకాజ్ నోటీసు జారీ చేశామని డీఈఓ బి.వరలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# బాయికొండ గంగమ్మకు ప్రత్యేకపూజలు

అమడగూరు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త
బిల్లూరు బస్టాండ్ పరిధిలో నూతనంగా నిర్మించిన బాయికొండ గంగమ్మ దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా పూజారి బాయిపల్లి గంగులమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు.

# నాలుగోటెస్టులో చెలరేగిన జోరూట్!



**రాంచి:** భారత్ ఇంగ్లండ్ జట్లమధ్య జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లోభాగంగా నాలుగో టెస్టు శుక్రవారం ఆసక్తికరంగా ప్రారంభం అయింది. మ్యాచ్‌లో నిర్వహించిన టాస్ గెలిచి ఇంగ్లండ్ తొలుత బ్యాటింగ్‌చేసింది. తొలిసెషన్‌లోనే ఐదు వికెట్లు తీసిన భారత్‌ప్రత్యర్థి జట్టును ఒత్తిడికి గురిచేసింది. కానీ సీనియర్ బ్యాటర్ జోరూట్ పట్టుదలతో బ్యాటింగ్‌చేయడంతో ఆజట్టు రికవరీ అయింది. రూట్‌సెంచరీతో రాణించగా బెన్ ఫోక్స్, ఓలీ రాబిన్నసన్‌లు ఆతడికి తోడ్పడ్డారు.

## 302/7 స్కోరువద్ద ముగిసిన తొలిరోజు మ్యాచ్

దీనితో ఇంగ్లండ్ తొలిరోజు ఆటముగిసే సమయానికి 302/7తో నిలిచింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ బ్యాటింగ్‌కు దిగింది. అయితే డెబ్యూ ప్లేయర్ ఆకాశ్‌దీప్ ధాటికి ఇంగ్లండ్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూకట్టారు. తన ఫస్ట్ స్పెల్‌లోనే మూడు వికెట్లు తీసిన బౌలర్ ఇంగ్లండ్‌ను దెబ్బకొట్టాడు. తర్వాత స్పిన్నర్లు కూడా ఇతడికి తోడు కావడంతో తొలి సెషన్‌లోనే ఇంగ్లండ్ ఐదు వికెట్లు నష్టపోయింది. దీనితో చివరకు 112/5తో నిలిచింది. భారత బౌలర్ల జోరుచూస్తుంటే ఇంగ్లండ్ రెండోసెషన్ లోనే ఆలౌట్ అవుతుందా అనిపించింది. అయితే ఈసిరీస్‌లో చెప్పుకోదగిన ప్రదర్శనచేయని ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జోరూట్ పట్టుదలతో బ్యాటింగ్‌చేసాడు. ఇన్నిరోజులు బజ్‌బాల్ స్టైల్‌లో ఆడేందుకు ప్రయత్నించి ఔట్‌అయిన ఈ బ్యాటర్ ఈసారి మాత్రం తనస్టైల్‌లో బ్యాటింగ్‌చేసాడు. అసలైన టెస్టు బ్యాటింగ్‌చేసాడు. ఈ క్రమంలో వికెట్‌కీపర్ బెన్‌ఫోక్స్ 47తో కలిసి 113 పరుగుల భాగస్వామ్యం తెచ్చాడు. ఇద్దరూ రాణించడంతో ఇంగ్లండ్ ఇక రెండోసెషన్‌లో మరో వికెట్ నష్టపోలేదు. మూడోసెషన్ ప్రారంభంలో బెన్‌ఫోక్స్, ఆతర్వాత టామ్ హార్లీ 13పరుగులకే ఔట్ అయినా జోరూట్ మాత్రం నిలిచాడు. పేసర్ ఓలిరాబిన్నసన్ 31తో కలిసి అభేద్యమైన ఎనిమిదో వికెట్‌కు 57 పరుగులుజోడించాడు. ఈ క్రమంలోనే టెస్టుల్లో 31వ సెంచరీని పూర్తిచేసుకున్నాడు.జోరూట్. దీనితో జట్టుస్కోరునుసైతం 300 దాటించాడు. ఫలితంగా తొలిరోజు ఆటముగిసేసమయానికి ఇంగ్లండ్ 302/7తో నిలిచింది. ప్రస్తుతం జోరూట్ 222 బంతుల్లో 106 పరుగులుచేస్తే ఓలిరాబిన్సన్ 60 బంతుల్లో 31 పరుగులతో క్రీజులో ఉన్నారు. భారత బౌలర్లలో ఆకాశ్‌దీప్ మూడు, మహ్మద్‌సిరాజ్ రెండు,రవీంద్రజడేజా, అశ్విన్‌లు చెరొక వికెట్‌తీసారు.



## అట్టహాసంగా మహిళా ప్రీమియర్ లీగ్‌ప్రారంభం

**బెంగళూరు:** మహిళా ప్రీమియర్‌లీగ్‌లో తొలిమ్యాచ్ ఘనంగాప్రారంభం అయింది. అన్ని జట్ల మహిళా క్రికెటర్లతో బాలివుడ్ స్టార్లు స్టెప్పులువేసి ఉర్రూతలూగించారు.మొత్తం ఐదు ఫ్రాంచైజీలు ఈప్రీమియర్‌కప్‌కోసం పోటీపడుతున్నాయి. షారూక్‌ఖాన్, షాహిద్‌కపూర్, సిద్ధార్థ్ మల్హోత్రా, కార్తిక్ ఆర్యన్, టైగర్‌ష్రాఫ్ తమ ప్రదర్శనలతో ఫ్యాన్స్‌ను ఆకట్టుకున్నారు. ఆర్సీబీ కెప్టెన్ స్మృతిమంధాన, ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ డ్యాన్స్‌లు వేసారు. షారూక్‌ఖాన్‌తో కలిసి కెప్టెన్లు అందరూ కూడా ఫోటోలుకు ఫోజులిచ్చారు. తొలిమ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ముంబయి ఇండియన్స్‌తో రన్నరప్ ఢిల్లీకేపిటల్స్ తలపడుతున్నాయి. టాస్ గెలిచిన ముంబయి కెప్టెన్ హర్మన్ ప్రీత్ బౌలింగ్ ఎంచుకుంది. గత ఏడాది తరహాలోనే ఐదు ఫ్రాంచైజీలున్నాయి. ముంబయి, ఢిల్లీతో పాటు ఆర్సీబీ, గుజరాత్ జెయింట్స్, యూపి వారియర్స్ ఈసీజన్‌కు వచ్చాయి. ముంబయిలోని డీవైపాటిల్, బ్రబౌర్న్ మైదానాల్లో తొలిసీజన్ జరిగితే ఈసారి బెంగళూరు చిన్నస్వామి స్టేడియం, ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ మైదానంలో మ్యాచ్‌లు జరుగుతాయి. బెంగళూరులో మొదట 11 మ్యాచ్‌లు ఢిల్లీ వేదికగా 11 మ్యాచ్‌లు జరుగుతాయి. మార్చి 17న ఫైనల్‌తో ఈసీజన్‌ముగుస్తుంది. తొలిమ్యాచ్‌లో ఢిల్లీకేపిటల్స్ మహిళలు రరెండు వికెట్ల నష్టానికి 123 పరుగులు చేసింది. మ్యాచ్‌లో బౌలింగ్‌తో ఢిల్లీకేపిటల్స్‌ను ఇరుకునపెట్టాలనిచూస్తున్నా ఢిల్లీజట్టు లాఘవంగా బ్యాటింగ్‌చేసింది.

## సిసిఎల్‌కు హైదరాబాద్ ఆతిథ్యం

### మార్చి 1నుంచి 3 వరకు ఉప్పల్‌లో మ్యాచ్‌లు

### హాజరుకానున్న బాలీవుడ్,టాలీవుడ్,కోలీవుడ్ తారలు

### హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు వెల్లడి

**హైదరాబాద్,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** సెలబ్రిటీ క్రికెట్‌లీగ్ (సిసిఎల్)కు అతిథ్యమిచ్చేందుకు హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం ముస్తాబు అవుతుందని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) అధ్యక్షులు అర్శనపల్లి జగన్మోహన్ రావు వెల్లడించారు. ఈలీగ్ తొలిఅంచే మ్యాచ్‌లు షార్జాలో జరుగుతుండగా, వచ్చేనెల 1వ తేదీ నుంచి 3వతేదీవరకు జరగనున్న రెండో అంచె పోటీలు హైదరాబాద్ వేదికగా నిర్వహిస్తున్నట్లుచెప్పారు. ఈలీగ్‌లలో ఆడేందుకు బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్‌తో పాటు దేశంలోని పలువురు సీనీ ప్రముఖులు తారలు హైదరాబాద్‌కు విచ్చేయనున్నారని చెప్పారు.

**10వేలమంది కాలేజీ విద్యార్థులకు ఫ్రీ ..**

ఈమ్యాచ్‌లను హైదరాబాద్, తెలంగాణ కాలేజీ విద్యార్థులకు ఉచితంగా చూపించాలని నిర్ణయం తీసుకున్నట్లు జగన్మోహన్‌రావు తెలిపారు. దీంతో రోజుకు పదివేలమంది కాలేజీ (ఇంటర్మీడియట్, డిగ్రీ,పీజీ, ఇంజనీరింగ్, మెడికల్)విద్యార్థులను స్టేడియంలోకి ఉచితంగా అనుమతిస్తామని చెప్పారు. ఆసక్తిగల కళాశాలల ప్రిన్సిపల్స్ ఈనెల 27లోపు హెచ్‌సిఏ ఈమెయిల్‌కు తమ విద్యాసంస్థల నుంచి ఎంత మంది వస్తున్నారో విద్యార్థుల పేర్లతో సహా పంపించాలన్నారు. స్క్రూటీని అనంతరం తమ సిబ్బంది వారికి ప్రత్యుత్తరం ఇస్తారని తెలిపారు. మ్యాచ్‌లకు వచ్చే విద్యార్థులు ఐడీకార్డులతో రావాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

**హైదరాబాద్‌లో ఆరు మ్యాచ్‌లు ..**

హైదరాబాద్‌లో మొత్తం ఆరుమ్యాచ్‌లు జరగనున్నాయని జగన్‌మోహన్‌రావు చెప్పారు. ఇందులో హీరో అక్కినేని అఖిల్ కెప్టెన్సీలోని టాలీవుడ్ టీమ్ తెలుగు వారియర్స్ కూడా ఆడుతుందన్నారు. రోజుకు రెండుమ్యాచ్‌ల చొప్పున మూడ్రోజులు ఆరుమ్యాచ్‌లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముంబై హీరోస్, కేరళ స్ట్రయికర్స్, భోజ్‌పురి దబాంగ్స్, బెంగాల్ టైగర్స్, చెన్నై రైనోస్, కర్ణాటక బుల్డోజర్స్, పంజాబ్ ధీషేర్ జట్లు తలపడనున్నాయని తెలిపారు.



## సెంట్రల్ కాంట్రాక్టునుంచి ఇద్దరు స్టార్లకు ఉద్వాసన

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ జట్టుకుప్రాతినిధ్యం వహిస్తున్న ఆటగాళ్లు దేశవాళీ టోర్నీలపై ఆసక్తి చూపించకపోవడం ఇటీవల తీవ్రచర్చకు దారి తీసింది. యువ ఆటగాళ్లు ఇషాన్‌కిషన్, శ్రేయస్ అయ్యర్ ఎలాంటి సహేతుకమైన కారణల్లేకుండానే రంజీలు ఆడకపోవడాన్ని బిసిసిఐ తీవ్రంగా పరిగణించింది. ఈ క్రమంలోనే వారిపైచర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది. ఈ ఏడాదిసెంట్రల్ కాంట్రాక్టుల జాబితానుంచి ఇద్దరినీ తొలగించనున్నట్లు తెలుస్తోంది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్టర్లు 2023-24 సీజన్‌కుగాను సెంట్రల్ కాంట్రాక్టు ఉన్న ఆటగాళ్ల ఫైనల్ లిస్ట్ సిద్ధంచేసింది. త్వరలోనే బిసిసిఐ ప్రకటన జారీచేస్తుంది. ఈ జాబితాలో ఇషాన్, శ్రేయస్‌లను తొలగించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. బిసిసిఐ హెచ్చరికలను పట్టించుకోకుండా దేశవాళీ క్రికెట్‌కు దూరంగా ఉండటం వల్లే వారిపై ఈచర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నాయి.

2022-23 సీజన్‌లో ఇద్దరికీ బిసిసిఐ కాంట్రాక్టులిచ్చింది. సీకేటగిరీలో ఇషాన్ ఏడాదికి కోటి, బికేటగిరీలో శ్రేయస్ మూడు కోట్లు అందుకన్నాడు. మానసిక అలసటతో ఉన్నానని టీమిండియాకు ఇషాన్ దూరం అయ్యాడు. రంజీలకు ఆడాలని బోరుచెప్పినా పట్టించుకోలేదు. అయ్యర్‌కూడా ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్ సందర్భంగా గాయపడి విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఫిట్‌నెస్ సాధించాలని బిసిసిఐ స్పష్టంచేసినా పట్టించుకోలేదని అందుకే తొలగించ నున్నట్లు తెలుస్తోంది.

## అంచనాలు దాటేసిన ఆకాశ్‌దీప్



**రాంచి:** ఇంగ్లండ్ వర్సెస్ భారత్‌మధ్య జరుగుతున్న నాలుగో టెస్టులో డెబ్యూకాప్ అందుకున్న బెంగాల్ పేసర్ ఆకాశ్‌దీప్ అంచనాలు దాటేసాడు. ఇంగ్లండ్ టాపార్డర్‌ను కకావికలంచేసి తన అరంగేట్రాన్ని ఘనంగా చాటుకున్నాడు. బుల్లెట్ లాంటి బంతులతో తొలిమూడు వికెట్లు తీసి ఔరా అనిపించాడు. బుమ్రా స్థానాన్ని భర్తీచేస్తూ సెలక్టర్ల నమ్మకం నిలబెట్టాడు. రాంచీలో ఆతడి స్పెల్‌చూసినవాళ్లు పేసర్ దొరికాడని ఆకాశ్‌ను ఆకాశానికి ఎత్తేస్తున్నారు.

ఆకాశ్‌దీప్ సొంతూరు బీహార్‌లోని ససారాం. తండ్రి రాంజీసింగ్ ఓ స్కూలుటీచర్ ఆయన కొడుకును చదువుపై దృష్టిపెట్టాలని పదేపదే చెప్పేవాడు. కానీ ఆకాశ్‌కు క్రికెటర్‌కావాలని కలగా ఉండేంది. 2007లో టి20 ప్రపంచకప్‌ను టీవీలోచూసాక మరీ పెరిగింది. దుర్గాపూర్‌లోని తన అంకుల్ వద్దకువెళ్లి అకాడమీలో బ్యాటర్‌గాచేరాడు. కోచ్‌లుబౌలర్‌గా రాణిస్తావనడంతో బౌలింగ్‌మీద ఫోకస్ పెంచాడు. పక్షవాతంతో తండ్రి మరణించిన కొన్నిరోజులకే ఆకాశ్‌సోదరుడు కూడా చనిపోయాడు. ఈరెండు విషాదాలతో ఆకాశ్ సొంతూరుకు వెళ్లిపోయాడు. తర్వాత మూడేళ్ల తర్వాత అంకుల్‌చొరవతో బెంగాల్ యునైటెడ్ క్లబ్‌లోచేరాడు. అప్పటినుంచి నిలకడగా రాణించిన ఆకాశ్ 2019లో రంజీ జట్టుకు ఎంపికయ్యాడు. రంజీల్లో అద్భుతప్రదర్శనచేసిన ఆకాశ్‌దీప్‌ను 2021 ఐపిఎల్ వేలంలో ఆర్సీబీ కొనుగోలుచేసింది. ఆ తర్వాత 2022లో ఆసియా క్రీడల జట్టుకు కూడా ఎంపికయ్యాడు.

# ఆ వ్యాపారం నుంచి పేటిఎం ఔట్..

**ముంబై, ఫిబ్రవరి 23:** దేశీయ పేమెంట్స్ ఫిన్ టెక్ స్టార్టప్ కంపెనీ పేటిఎం పేమెంట్స్ బ్యాంకు వ్యాపారం ఆర్‌బిఐ కఠిన ఆంక్షల కారణంగా కకావికలం అయింది. దీంతో కంపెనీ వ్యాపారం ఊహించిన దానికంటే ఎక్కువగానే ప్రభావితం అవుతోంది. సంక్షోభంలో చిక్కుకున్న పేటిఎం పేమెంట్స్ బ్యాంకు తాజాగా ఫాస్టాగ్ వ్యాపారం నుంచి వైదొలగిన విషయం విదితమే. ఇది పరోక్షంగా ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంకు వంటి ఇతర పోటీదారులకు భారీగా కస్టమర్లను అందిస్తోంది. ఎయిర్‌టెల్ రానున్న 4 నెలల కాలంలో కొత్తగా 10 లక్షల మంది వినియోగదారులకు పొందనున్నట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 15, 2024 నాటికి దాదాపు 1.5 మిలియన్ల యాక్టివ్ ఫాస్టాగ్ కస్టమర్ బేస్ కలిగి ఉన్నట్లు పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం పేటిఎం పేమెంట్స్ బ్యాంకు మొత్తంగా 8 మిలియన్ ఫాస్టాగ్‌లను జారీ చేసినట్లు వెల్లడైంది. ఇదిఅత్యధిక సంఖ్య. ఫిబ్రవరి 16న భారతీయ రిజర్వ్ బ్యాంకు నుంచి ఇటీవల ఆదేశానుసారం పేటిఎం ఫాస్టాగ్ కస్టమర్‌లు తమ ప్రస్తుత బ్యాలెన్స్‌లను ఉపయోగించడానికి అనుమతించబడ్డారు. అయితే వారు కొత్తగా బ్యాలెన్స్ యాడ్ చేయకుండా నిరోధించబడిన విషయం విదితమే. ఉన్న బ్యాలెన్స్ వినియోగించుకునేందుకు ఎలాంటి డెడ్‌లైన్ తేదీని పెట్టలేదు. ఈ క్రమంలోనే నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఫాస్టాగ్‌లను జారీచేయడానికి అధికారం ఉన్న బ్యాంకులు జాబితా నుంచి పిపిబిఎల్‌ని తొలగించింది. ఫాస్టాగ్ సేవల కోసం ఎన్‌హెచ్‌ఎఐ జాబితా చేసిన బ్యాంకుల్లో ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంకు, అలహాబాద్ బ్యాంకు, ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, బ్యాంకు ఆఫ్ బరోడా, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర, బంధన్ బ్యాంకు, కెనరా బ్యాంకు, సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, సిటీయూనియన్ బ్యాంకు, కాస్మోస్ బ్యాంకు సహా మరిన్ని ఉన్నాయి. అయితే పేటిఎంపేమెంట్స్ బ్యాంకు సంక్షోభం తమకు భారీ స్థాయిలో కొత్త వినియోగదారులను అందిస్తుందని ఒక ప్రైవేట్ బ్యాంకు అధికారి వెల్లడించారు. ఫాస్టాగ్ ద్వారా వాహనం టోల్ గేటు వద్ద కదులుతుండగానే చెల్లింపులు చేసేందుకు వీలు కల్పిస్తుంది. ఇందుకోసం ఒక ఆర్ఎఫ్ఐడి చిప్ వాహన విండ్‌స్క్రీన్‌పై అతికించబడి ఉంటుంది. ఫాస్టాగ్‌కి లింక్ చేయబడిన ఖాతా నుంచి నేరుగా టోల్ చెల్లింపులు జరిపేందుకు ఇది దోహదపడుతుంది.



## జియో ఫైనాన్షియల్ షేరు ర్యాలీ!

**ముంబై, ఫిబ్రవరి 23:** దేశీయ డైవర్సిఫైడ్ దిగ్గజం రిలయన్స్ గ్రూప్ మార్కెట్ కేపిటలైజేషన్‌లో సరికొత్త రికార్డులను నమోదు చేశాయి. జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ షేర్ ధర 35శాతం పెరిగింది. ఫలితంగా ఆ సంస్థ మార్కెట్ కేపిటలైజేషన్ తొలిసారి రూ.2 లక్షల కోట్లను అధిగమించింది. ఫిబ్రవరి 23 శుక్రవారం పేరెంట్ కంపెనీ రిలయన్స్ ఇండస్ట్రీస్ కూడా రికార్డుస్థాయికి చేరింది. జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ షేర్లు 8శాతం పెరిగి ఒక్కో షేర్ ధర రికార్డుస్థాయిలో రూ.326కి చేరుకుంది. ఈ స్టాక్ వరుసగా ఐదవ సెషన్‌లో 17 శాతం వృద్ధిని నమోదు చేయడంతో సంస్థ విలువపరంగా రూ.2.08 లక్షల కోట్లు దాటేందుకు దోహదపడింది. ఆర్ఐఎల్ ఇంట్రాడేలో రికార్డుస్థాయిలో రూ.2,989కి చేరింది. బిఎస్ఇలో ఈ షేరు క్రితం ముగింపుతో పోలిస్తే 0.5శాతం పెరిగి రూ.2,978 వద్ద ట్రేడవుతోంది. జియో ఫైనాన్షియల్ సెక్యూర్డ్ లోన్లు అందించేందుకు దృష్టిసారిస్తోంది. ఆర్థిక విభాగంలో ప్రస్తుత మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటుంది. ఇది రెండు ఒత్త ఉత్పత్తులను ప్రారంభించడం ద్వారా దాని సురక్షిత రుణ వ్యాపారాన్ని పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. దాని అనుబంధ సంస్థ జియో ఇన్ఫర్మేషన్ అగ్రిగేటర్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా ఎయిర్ ఫైబర్, ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌ల వంటి పరికరాల కోసం ఆపరేటింగ్, ఫైనాన్సింగ్ లీజులను అందించడం, చైన్ ఫైనాన్సింగ్, సరఫరాదారుల వర్కింగ్ కేపిటల్ అవసరాలను తీర్చేలా వ్యూహాత్మకంగా వడివడిగా అడుగులు వేస్తోంది. కాగా జనవరిలో జియో ఫైనాన్షియల్ సర్వీసెస్, బ్లాక్‌రాక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సంస్థలుసంయుక్తంగా భారత్‌లో మ్యూచువల్ ఫండ్ వ్యాపారాన్ని ప్రారంభించేందుకు సెక్యూరిటీస్ అండ్‌ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాకు పత్రాలను దాఖలు చేశాయి. ప్రస్తుతం 39కంపెనీలు స్టాక్ మార్కెట్‌లో రూ.2 లక్షల కోట్ల మార్కెట్ విలువ కంటే ఎక్కువ ట్రేడింగ్ చేస్తున్నాయి.రిలయన్స్ ఇండస్ట్రీస్ రూ.20.05 లక్షల కోట్ల మార్కెట్ విలువతో అగ్రస్థానంలో ఉండగా, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ రూ.14.78 లక్షల కోట్లు, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకురూ.10.78 లక్షల కోట్లతో రెండో స్థానంలో ఉన్నాయి.



## స్విగ్గీతో ఐఆర్‌సిటిసి జత

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:** రైల్వే ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడానికి ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థ సిగ్గీతో ఒప్పందం కుదుర్చుకుంది. ఐఆర్‌సిటిసి ఇ-క్యాటరింగ్ పోర్టల్ ద్వారా ముందస్తుగా భోజనాలు ఆర్డర్ చేసిన వారికి సరైన సమయానికి డెలివరీ చేసేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సదుపాయాన్ని ముందుగా నాలుగు రైల్వే స్టేషన్లలో ప్రారంభించనున్నారు. ఈ జాబితాలో భువనేశ్వర్, విజయవాడ, బెంగళూరు, విశాఖపట్నం రైల్వే స్టేషన్లు ఉన్నాయి. ఈ డీల్ గురించిన వివరాలను ఐఆర్‌సిటిసి స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. ఈ సదుపాయం ఎంపిక చేసిన నాలుగు స్టేషన్లలో అందుబాటులోకి వస్తుందని అధికారులు తెలిపారు. ఇంతకుముందు రైల్వే ప్రయాణికులు ముందుగా ఆర్డర్ చేసిన ఆహార పదార్థాలను అందించేందుకు ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ యాప్ జోమాటోతో ఐఆర్‌సిటిసి ఒప్పందం కుదుర్చుకుంది. అలాగే రైల్వో ప్రయాణిస్తూను వాట్సాప్ ద్వారా నచ్చిన ఆహారపదార్థాలను ఆర్డర్ చేసుకునే సదుపాయాన్ని కూడా ఐఆర్‌సిటిసి తీసుకొచ్చింది.




# బంగారం, వెండి ధరలు ఇలా..

**ముంబై, ఫిబ్రవరి 23:** తాజాగా బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. శుక్రవారం 10 గ్రాముల బంగారంపై రూ.10 తగ్గింది. అంతర్జాతీయ పరిణామాల ప్రకారం బంగారం, వెండి ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి ఒక్కో సారి ధరలు తగ్గితే, మరికొన్ని సార్లు పెరుగుతూ వస్తుంటాయి. తాజాగా బంగారం, వెండి స్వల్పంగా తగ్గాయి. దీంతో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ఢిల్లీలో రూ.57,640గా ఉండగా, 24 క్యారెట్లు రూ.62,870గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,490గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.62,720, చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.57,990, 24 క్యారెట్ల ధర రూ.63,220, బెంగళూరులో 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,490, 24 క్యారెట్ల ధర రూ.62,720గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.57,490, 24 క్యారెట్ల ధర రూ.62,720, కేరళలో 22 క్యారెట్ల ధర రూ.57,490, 24 క్యారెట్ల ధర రూ.62,720 గా కొనసాగుతోంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాములు బంగారం ధర రూ.57,490గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.62,720గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.57,490గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.62,720గా ఉంది. అదేవిధంగా ఢిల్లీలో వెండి కిలో రూ.74,900గా ఉండగా, ముంబైలో రూ.74,900, చెన్నైలో రూ.76,400, బెంగళూరులో రూ.72,300, కోల్‌కతాలో 74,900రూపాయలుగా ఉంది. హైదరాబాద్‌లో వెండి కిలో ధర 76,400 రూపాయలుగా, విజయవాడలో 76,400 రూపాయలుగా, విశాఖపట్నంలో కిలో వెండి ధర 76,400 రూపాయలుగా ఉంది.



**వాణిజ్యం**




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.